స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి
# జమీన్‌రైతు
సంపుటి : 79 సంచిక 48 28-11-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
ప్రత్యేకతలు
- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్సిడ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
16-1084, ... నెల్లూరు -524 001.
ఫోన్ : 0861 - 2340032.


a ... hotel with 5 star comforts
D.R. UTTHANA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

## ఢిల్లీలో సిఎం మాటను కాదనేదెవరు?

**తెలంగాణాపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవడానికే వైఎస్‌ను ఢిల్లీ పిలిపించారని పెద్దఎత్తున ప్రచారం చేశారు ప్రత్యర్థులు. అది ఉత్తుత్తి గోల అని తేలిపోయింది.**

అధిష్టానం వద్ద తన మాటకు తిరుగులేదని మరొకసారి స్పష్టంగా ప్రదర్శించి చూపాడు ముఖ్యమంత్రి వైఎస్. . తెలంగాణా విషయంలో, టిఆర్ఎస్‌తో పొత్తు విషయంలో అధిష్టానం ద్వారా ఒత్తిడి తెచ్చి ఆయన్ను ఇరకాటంలో పెట్టాలన్నది పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ చేసిన ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. 25తేది రాత్రి ఢిల్లీ వెళ్లాడు వైఎస్. తెలంగాణాపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవడానికే ఆయన్ను పిలిపించారని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు ప్రత్యర్థులు. అది ఉత్తుత్తి గోల అని తేలిపోయింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికల ఖర్చు పేరిట ముఖ్యమంత్రి తెచ్చి ఇచ్చిన భారీ నజరానాను అందుకొని, లెక్క పెట్టుకోవడంలో మునిగిపోయిన అధిష్టాన దేవతలు తెలంగాణా వూసే ఎత్తలేదు. ఎవరి నోరు దేనితో మూయించాలో ముఖ్యమంత్రికి బాగా తెలుసు కదా?

రేపటి ఎన్నికలలో తనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని రాజశేఖరరెడ్డి పట్టు బడుతున్నాడు. తెలంగాణా ఇస్తున్నట్లు ప్రకటన చేసి, టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొంటే తప్ప ఎన్నికలలో కాంగ్రెస్ గెలవడం అసాధ్యమని డిఎస్, జి.వెంకటస్వామి, కె.కేశవరావు వంటి సీనియర్లతో పాటు, మధుయాష్కీ వంటి జూనియర్లు కూడా వాదిస్తున్నారు. అయితే, ఇవి రెండూ లేకుండానే తాను ఎన్నికలలో పార్టీని గెలిపిస్తానని హామీ ఇస్తున్నాడు వైఎస్. ఎన్నికలలో ఏ ప్రాంతంలో ఏ వ్యూహం అనుసరిస్తే కాంగ్రెస్‌కు పూర్తిస్థాయి మెజార్టీ వస్తుందో, అందువల్ల ఎన్ని ఎమ్పీ స్థానాలు లభిస్తాయో వివరించి చెప్పున్నాడాయన. ఎన్నికల కోసం తాను సిద్ధం చేసిన ఐదు రకాల వ్యూహ పత్రాలను అధిష్టానం ముందు పెట్టాడట. తెలంగాణా ఇవ్వాలని కోరడం తప్ప, ఇస్తే వచ్చే లాభమేమిటి, ఇవ్వకుంటే వచ్చే నష్టమేమిటి అన్న వివరణ ఇవ్వడం డిఎస్ ఆదులకు చేత కావడం లేదు. దానితో ఢిల్లీ పెద్దల వద్ద ముఖ్యమంత్రి వాదనను ప్రతిఘటించడం వారికి అలివి కావడం లేదు. ఆయన మొత్తం 42 ఎమ్పీ నియోజకవర్గాలలో తాను ఏ పోకడ అవలంభించబోతున్నదీ విశదంగా కాగితం మీద పెట్టి, నివేదిక వలె సమర్పించాడు.

ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల అనూహితమైన సానుకూలత వ్యక్తమౌ

తొరవ 14వ పేజీలో

## వలసలకు శ్రీకారం!

**జిల్లా స్థాయిలో ముఖ్యమంత్రి వర్గంగా ముద్రపడిన వారితో కలవకుండా విడిగా వుంటున్న ఎమ్మెల్యేల సంఖ్య తక్కువేమికాదు. ఇటువంటి వారంతా సర్వే పేరిట గొంతుకోస్తారన్న అనుమానంతో ఇతర పార్టీల్లో చేరను సిద్ధపడుతున్నారు.**

టిక్కెట్ రాదనే భయం కలిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పెద్దసంఖ్యలో ఇతర పార్టీలకు వలస వెళ్లడానికి సన్నద్ధమౌతున్నారు. సర్వే రిపోర్టులలో గెలుస్తారని తేలితే తప్ప టిక్కెట్ ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి పదే పదే స్పష్టంగా చెప్పండడం చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో భయాన్ని పెంచుతున్నది. జిల్లా స్థాయిలో తన అనుచరవర్గంతో కలిసి నడవని వారందరినీ సర్వే రిపోర్టు పేరుతో పక్కన పెట్టడం ముఖ్యమంత్రి వ్యూహంగా భావిస్తున్నారు. చాలా జిల్లాలలో ఈ సమస్య వుంది. అందరు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి విధేయులుగా నడుచుకొంటున్నప్పటికీ, జిల్లా స్థాయిలో ముఖ్యమంత్రి వర్గంగా ముద్రపడిన వారితో కలవకుండా విడిగా వుంటున్న ఎమ్మెల్యేల సంఖ్య తక్కువేమీ కాదు. ఇటువంటి వారందరికీ ఇప్పుడు తమ భవిష్యత్తు మీద అనుమానాలు తలెత్తుతున్నాయి. సర్వే రిపోర్టుల మాయాజాలంతో తమ గొంతు కోయడం ఖాయం కాబట్టి, ముందుగానే ఏదో ఒక పార్టీలో చేరిపోవడం ఉత్తమమని భావిస్తున్నారు.

చిత్తూరుజిల్లాలో గాలి ముద్దుకృష్ణమనాయుడు ఈ వలసలకు మొదటగా శ్రీకారం చుట్టారు. చిత్తూరుజిల్లా రాజకీయాలలో చెంగారెడ్డిని కాదని,

తొరవ 14వ పేజీలో

## అదే ఇక్కడ జరిగితే...?


ఉగ్రవాదుల కాల్పుల అనంతరం ముంబాయిలోని రైల్వేస్టేషన్‌లో బీభత్సం.

మన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ప్రశ్న కలవరపెడుతున్నది. పాకిస్తాన్ తీవ్రవాదుల గురి బొంబాయి, ఢిల్లీ నగరాల తర్వాత హైదరాబాద్ మీదనే అధికమన్న సంగతి తెలిసిన నిజం... బొంబాయిలో పది ఒకేసారి పలుచోట్ల తీవ్రవాదులు దాడిచేసి, అసెంబ్లీ, సెక్రటరియేట్ వంటి భవనాలలోకి దూరితే ఆ సమస్యను ఎదుర్కోవడం మనకలివయ్యేపనేనా అని మథనపడుతున్నారు పోలీస ధికారులు. గురువారం ఉదయం జరిగిన అత్యవసర, అత్యున్నతస్థాయి సమావేశంలో ఈ భయాన్నే వ్యక్తం చేశారు అందరూ. బొంబాయి దాడుల వార్త అందినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో, పోలీసు యంత్రాంగంలో తీవ్రస్థాయి ఆందోళన, ఉద్విగ్నత కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో బాంబు పేలుళ్లు జరిగినప్పుడు కూడా వారంత ఉలిక్కిపడలేదు. అంత ఆదుర్దా చూపలేదు. బొంబాయిలో నావికాదళం, సైనికదళాలు పెద్దఎత్తున మొహరించి వున్నాయి. తీవ్రవాదం వంటి సమస్యలను ఎదుర్కోవడంలో బొంబాయి పోలీసులు ఎప్పుడూ సన్నద్ధులై వుంటారు. అందుకు తగిన ఆయుధ సంపత్తి, శిక్షణ పొందిన కమాండోలు వారి వద్ద వున్నారు. వారితో పోలిస్తే, మన వద్ద వున్న యంత్రాంగం నామమాత్రం.

తొరవ 14వ పేజీలో

డా॥ కొండారెడ్డి
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
బృందావనం, నెల్లూరు. ఫోన్ : 0861 - 2327235
37



37వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టేషన్
తేది 30-11-2008 నుండి 10-12-2008 వరకు.


డా॥ ఇ. ప్రసాద్‌రెడ్డి MDS
Cons. Prosthodontist
ఇంప్లాంట్స్ స్పెషలిస్ట్


డా॥ జి. మదన్‌మోహన్‌రెడ్డి MDS
Oral & maxillofacial surgeon
నోరు, దవడలు, ముఖము శస్త్రచికిత్స నిపుణులు


డా॥ జి. దివ్యారెడ్డి MDS
Orthodontist
పళ్ల వరుసలు, హెచ్చుతగ్గులు సరిచేయు నిపుణులు

కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు, సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లతో
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే రెఫరల్ హాస్పిటల్‌గా గుర్తింపు పొందింది.
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు, రిటైర్డ్ ఉద్యోగుల
ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును తిరిగి పొందే (రీయంబర్స్‌మెంట్) సదుపాయం కలదు.
Proceedings No - 18657/LLB/2007

## 70 ఏళ్ల క్రితం ఈ వారం

### గాలివాన

24తేది గాలివాన ఆరంభమై 25తేది ప్రచండంగా చెలరేగి కృష్ణ, గోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాలలో అపారమగు నష్టం కలిగించింది. కృష్ణజిల్లా తూర్పు భాగమంతయు ఘూరు 20మైళ్ల లోపల వరకు నాశనం చేసింది. సముద్రం పొంగి గోదావరి నది గుండా ఈళ్ల పైకి దుమికెను. వేనకువేలు పూరింట్లు నేల మట్టమైనవి. పెంకుటింట్లకు, పశువులకు విశేష నష్టం కలిగినది. కోసినపైరు, నిలువన వుండే పైరు నాశనమైనది. పశుగ్రాసమునకు కూడా కరవగుచున్నది.

## 2-12-1938

పేజీలు: 20 వెల: అర్ధణా

వీదసాదలు నిలువ నీడ లేక తిండి లేక అల్లాడుచున్నారు.

### నెల్లూరు ముచ్చట్లు

జిల్లా బోర్డు ఎలక్షనులో - కల్యాణరావు, నరసింహారెడ్డి, దువ్వూరు నారాయణరెడ్డి ఈ ముగ్గురు కాంగ్రెసుకు యిచ్చారనీ, ఉక్కు స్తంభం అనుకున్న కందుకూరు డివిజన్ హరిజనులు రెండు ఓట్లు అటు పోయినవని రూఢి వార్త.

ఎన్ని నిరుత్సాహాలున్నా కల్యాణరావు ఓటు భూమ్యాకాశాలు ఏకమైనా అటుపోవడానికి అస్కారం లేదు. దువ్వూరు నారాయణరెడ్డిగారు ముందు రోజు జస్టీసుక్యాంపు వారికి ఓటు ఇవ్వను అని చెప్పి పంపి మరురోజు వుదయమే వారి అభ్యర్థన గూడా లేకుండా గోయిందన్న పాదాలకు నమస్కరించాలనిన జాతకం అతనికేమి లేదు. కావున అతని ఓటు అనుమానించక్కర్లేదు.

-విమర్శకుడు

### కొండాయపాళెం రైలుస్టేషన్

కొండాయపాళెం రైలుస్టేషన్ 1తేది నుంచి ప్రారంభించారు. మెయిలు, ఎక్స్ ప్రెస్ నిలువవు. ప్యాసింజర్లన్నీ నిలుస్తవి.

## బొంబాయి ఘోరం

బొంబాయి నగరాన్ని తీవ్రవాదులు మరొకసారి అల్లకల్లోలం చేశారు. పోలీసులు కానీ, నిఘా సంస్థలు కానీ వూహించలేని రీతిలో దాడి చేశారు. ఎంచుకొన్న ప్రదేశాలలో బాంబులు అమర్చి, నిర్ణీత సమయానికి పేల్చడం; ఎంపిక చేసిన భవనాలలోకి ఆత్మహంతి దళాలను పంపి భీభత్సం సృష్టించడం; కారులోనో, వ్యాన్ లోనో పేలుడు పదార్థాలు పెట్టి, వేగంగా నడుపుతూ పేల్చడం అందరికీ తెలిసిన తీవ్రవాద దుర్మార్గాలు. కానీ ఈసారి అందుకు భిన్నంగా వ్యవహరించారు. పాకిస్తాన్ నుంచి నేరుగా పడవలలో బొంబాయి తీరం చేరారు. అంతాకల్సి పాతిక మంది కూడా లేరు. వారి భుజాల మీద పేలుడు సామగ్రితో కూడిన సంచులున్నాయి. చేతులలో ఎకె47 తుపాకులున్నాయి. ముందుగా నిర్ణయించుకొన్న ప్రణాళిక ప్రకారం తలా ఒక దిక్కు వెళ్లారు. నిముషాల తేడాలో తాజ్ హోటల్, ఒబెరాయ్ హోటల్, నిర్మాణ్ హాస్ వంటి భవనాలలోకి; రైల్వే స్టేషన్, సినిమా హాల్, రెస్టారెంట్, ఆస్పత్రి వంటి ప్రదేశాల లోకి ప్రవేశించారు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతూ ఆయా భవనాలను స్వాధీనం చేసుకొన్నారు. వాటిలో వున్న వారిని బందీలుగా చెరబట్టారు. పోలీసులు, ఎన్ఎస్జి కమాండోలు ఎంత ప్రయత్నం చేసినా వారిని అదుపులోకి తేవడం వీలు కాలేదు. చివరకు సైన్యం రంగంలోకి దిగవలసి వచ్చింది. అయినప్పటికీ, తాజ్, ఒబెరాయ్ హోటళ్లను వారి నుంచి విముక్తం చేయడం ఒకటిన్నర రోజు తర్వాత కూడా వీలు కావడం లేదు. హోరాహోరీగా తుపాకి యుద్ధం నడుస్తున్నా, లొంగడం లేదు. తాము బలహీనపడే పరిస్థితి తలెత్తినప్పుడల్లా ఆ హోటళ్లలో శక్తివంతమైన బాంబులు పేల్చి, తగలబెడుతున్నారు. ఈ సంపాదకీయం వ్రాసే సమయానికి 125 మంది నిండు ప్రాణాలు వారి చేతిలో బలైపోయాయి. డిజిపి స్థాయిలోని యాంటి టెర్రరిజం స్క్వాడ్ అధినేతతో సహా పలువురు పోలీసు అధికారులూ హతమై పోయారు. ఆ హోటళ్లలో ఎందరు బందీలుగా వున్నారో, ఎందరు చచ్చి శవాలుగా మారి, మంటలలో మాడి పోయారో తెలియడం లేదు. ఈ తీవ్రవాద ఘోర దుర్ఘటనతో బొంబాయి నగరం మొత్తం భయంతో వణికిపోతున్నది. విదేశాల నుంచి వచ్చిన యాత్రికులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు బ్రతికుంటే బలుసాకు తినవచ్చున్న ధోరణిలో విమానాలెక్కి విదేశాలకు వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం కూడా చేతులెత్తేస్తున్నది. మంత్రులను కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని హెచ్చరించారంటే, పరిస్థితి ఎంత భయానకంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

బొంబాయి నగరం, మన దేశానికి ఆర్థిక రాజధాని. అన్నిరకాల వ్యాపార కార్యకలాపాలకు అది కేంద్రం. అక్కడ భీభత్సం సృష్టిస్తే, విదేశీ పెట్టుబడిదారులు, పారిశ్రామికులు భారతదేశానికి రావడానికి భయపడతారని, ఆ రూపంలో భారత దేశ ఆర్థిక అభివృద్ధిని దెబ్బ తీయవచ్చునని పన్నాగం పన్నారు ఉగ్రవాదులు. వారి కుటిల వ్యూహానికి నిస్సహాయంగా బలైపోయింది బొంబాయి నగరం.

పటిష్టమైన ప్రణాళిక, శిక్షణ, తమ లక్ష్యం పట్ల నిబద్ధత ఈ తీవ్రవాదులలో వ్యక్తమౌతున్నది. మెరుపు దాడి జరిపి, పారిపోయే పోకడలో వారు లేరు. కొన్ని రోజుల పాటు పోలీసులను ముప్పతిప్పలు పెట్టి, ప్రపంచ దృష్టిని ఆకర్షించాలన్న పథకంతో పని చేస్తున్నారు. వారి వద్ద వున్న పేలుడు పదార్థాలతో సగం బొంబాయి నగరాన్ని భస్మీపటలం చేయవచ్చునట. రోజుల తరబడి యుద్ధం చేయడానికి వీలుగా, తమ వెంట పెద్ద మొత్తంలో బాదం పప్పుల వంటి ఆహార పదార్థాలు కూడా తెచ్చుకొన్నారట. తాజ్‌హోటల్‌లో నుంచి శాటిలైట్ ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు పాకిస్తాన్‌లోని తమ నాయకులతో సంప్రదింపులు జరుపుతూ సైన్యంతో యుద్ధం చేస్తున్నారు.

ప్రభుత్వం ఎదుర్కొంటున్న అది పెద్ద సవాలు ఇది. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎల్‌కె.అద్వానీ చెప్పినట్లుగా ఇది జాతీయ విపత్తు. ప్రభుత్వ సంస్థలు, ఇంటెలిజెన్స్ వైఫల్యం పోలీసు అసమర్థత కళ్లకు కట్టినట్లు కనపడుతున్నా, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతానికి విమర్శల జోలికివెళ్లవద్దని, ఉగ్రవాదుల కబంధహస్తాల నుంచి బొంబాయి నగరాన్ని విడిపించడం మీద మాత్రమే దృష్టి పెట్టాలని ప్రకటించి ఉదాత్తంగా వ్యవహరించాడు ఎల్‌కె. అద్వానీ. ఆయన అభిప్రాయం అక్షరసత్యం. ఈ రకం తీవ్రవాదం ముప్పును జాతి మొత్తం ఏకత్రాటి మీద నిలబడి ప్రతిఘటించవల్సిన అవసరం వుంది. ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టడం కూడా చాలా అవసరం. పాకిస్తాన్ నిజంగా ఈ తీవ్రవాదులకు శిక్షణ, ఆర్థిక, ఆయుధ సహాయం చేసి వుంటే, ప్రపంచ ప్రజల ముందు ఆ దేశాన్ని దోషిగా నిలబెట్టి, భవిష్యత్తులో మరొకసారి అటువంటి దుర్మార్గాలకు పాల్పడకుండా నిలువరించడం ప్రధాన మంత్రి నిర్వర్తించవల్సిన కర్తవ్యం. అమెరికా వలె పాకిస్తాన్ మీద యుద్ధానికి దండెత్తడం మనకు అలివి కాని పని. అదే అమెరికా వంటి దేశాల మద్దతుతో దౌత్యపరమైన ఒత్తిడి తేవడం ద్వారా మాత్రమే ఈ సమస్యను ఎదుర్కోవాలి. కనీసం ఆ కృషిలో అయినా కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహారం చేస్తే, ప్రజలకు మేలు చేసిన వారౌతారు.

## 50 ఏళ్ల క్రితం ఈ వారం

### ఆత్మకూరులో త్రిముఖ పోటీ

ఆత్మకూరు నియోజకవర్గ ఉప ఎన్నికకు మొత్తం అయిదు మంది నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆనం సంజీవరెడ్డి, ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థి జి.సి.కొండయ్య, డాక్టరు పుచ్చల పల్లి రామచంద్రారెడ్డి, కమ్యూనిస్టు మోట పోతుల శంకరరెడ్డి; కాంగ్రెస్ గార్డుగా గంగవరపు తిరుపతినాయుడు గారలు నామినేషన్లు దాఖలు జేశారు. ఇందులో కమ్యూనిస్టు శంకరయ్యగారు కొండయ్యగారికి గార్డు నామినేషన్ వేశారని తెలుస్తున్నది. అందువల్ల చివరన రంగంలో ముగ్గురు మాత్రం మిగులుతున్నారు.

## 28-11-1958

పేజీలు: 12 వెల: 0-3-0

### 14లక్షల రూపాయల నెక్లెస్

పదభ్రష్టుడై గౌరవంగా దేశం వదలి పెట్టి పోవుటకు అనుమతింపబడిన పాకిస్థాన్ మాజీ ప్రెసిడెంట్ మీర్జా సతీమణికి సంబంధించిన ఒక నెక్లెస్‌ను, వారు యింగ్లండుకు విమానం ఎక్కబోయే ముందు, అయాబ్ భాన్ భటులు స్వాధీనం జేసుకున్నారట. ఆ నెక్లెస్ ఖరీదు 14 లక్షల రూపాయలట. ఆమెకు దానిని ఎవరో బహూకరించారట పాపం! బరువు హృదయంతో బేగం మీర్జా ప్రయాణం సాగించిందని, ఆమె ఆ దిగులుతోనే వుందని, బొంబాయి వారపత్రిక వార్త.

### పెద్ద పోస్టాఫీసు

పొగతోట నుండి, పాతస్థలంలో సర్వాంగ సుందరంగా నిర్మితమైన నూతన భవనంలోకి దూరి, డిశంబర్ 1తేది నుంచి అచ్చటే పని చేయబోతున్నది.

### కలరా-మశూచి

కలరా క్రొత్తగా కందుకూరు తాలుకాలో వ్యాపించి గతవారంలో, మేకలపాడు, తిప్పలూరివారిపాళెం, అనకర్లపూడి గ్రామాలలో మొత్తం 16మంది మరణించారు. మశూచి వల్ల గూడూరు తాలుకా రామస్వామిదొరువు గ్రామంలో ఇరువురు చనిపోయారు.

# చిరంజీవికి ఓ సూచన!

చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పడి దాదాపు మూడు మాసాలయ్యింది. పార్టీ పట్ల ప్రజలలో వున్న ఆదరణ, ముఖ్యంగా యువతలో వున్న క్రేజీను సద్వినియోగం చేసుకొని పార్టీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు చేపట్టవలసిన దీర్ఘకాలిక చర్యలు ఆశించినస్థాయిలో లేవు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయంతో పని చేసి ఓటర్లకు పార్టీ పట్ల అవగాహన కలిగించే యంత్రాంగం ఏర్పాటు చేయడంలో మీమాంసలాంటి అంశాలు పార్టీ అభిమానుల్లో ఆందోళన కలగజేస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేసిన అవినీతి, అశ్రిత పక్షపాతం, అధికధరలు పెచ్చు పెరిగిపోయాయి. ఆ పార్టీకి నష్టం కలిగించే అంశాలు. వీటిని సద్వినియోగం చేసుకొని ప్రజలలోకి ప్రజారాజ్యం పార్టీ చొచ్చుకపోయేలా వ్యూహం రచించకపోతే ఎట్లా?

సి.హెచ్.హనుమంతరావు నెల్లూరు

# కావలికి టౌన్‌హాల్ కావాలి!

జిల్లాలోని ముఖ్యపట్టణాలలో కావలి ఒకటి. వర్తక వాణిజ్య కేంద్రంతో పాటు విశ్వోదయ సంస్థల ద్వారా విద్యా కేంద్రంగా, కూడా గణుతికెక్కింది. ఎంతో మంది ప్రముఖులు, సాంస్కృతిక సంస్థలు కావలిలో వున్నాయి. వీరితో పాటు ప్రజాసంఘాలు ఏదైనా సభ, సాంస్కృతిక కార్యక్రమం పెట్టాలన్నా సరైన

## జనవాణి

వేదిక లేదు. కళ్యాణ మండపాలు, సత్రాలలో ప్రస్తుతం వీటిని పెడుతున్నారు. కావలి ప్రాముఖ్యత దృష్టితో పెట్టుకొని సాంస్కృతికశాఖ ఇక్కడో టౌన్‌హాల్ నిర్మించాలి. ఈ విషయమై సమాచార మంత్రి రామనారాయణరెడ్డి చొరవ తీసుకోవాలి.

ఎ.శాయి కావలి

# రావిపాటి మహానంద రైతు పక్షపాతి!

అవిభక్త నెల్లూరుజిల్లా రైతు నాయకులలో రావిపాటి మహానందను ప్రముఖంగా చెప్పుకోవాలి. జమీన్‌దారీ వ్యతిరేక వుద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. పంచాయతీరాజ్ చట్టాన్ని లోతుగా ఔపోసన పట్టిన మేధావిగా, నాటి కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోని సమితి అధ్యక్షుల్లో తమ పూర్తి కాలాన్ని గ్రామీణ సమస్యలపై దృష్టి నిల్పిన ఆదర్శ ప్రజాసేవకునిగా గుర్తింపు పొందిన వ్యక్తి ఆయన. 1967 ఎన్నికలలో దర్శి నియోజకవర్గం నుండి స్వతంత్ర ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై తన వాగ్దాటితో వెనుకబడిన తాలుకాల ప్రజాసమస్యలను ప్రభుత్వదృష్టికి తెచ్చిన ప్రముఖ శాసనసభ్యుడాయన. సామాన్య రైతు కుటుంబంలో వుట్టి స్వయంకృషితో నాయకమణిగా ఎదిగిన మాన్యుడాయన.

యం.రామమూర్తి విశాఖపట్నం

# కాలేజీల్లో ఖాళీలు భర్తీ చేయాలి

పదవీ విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలను సైతం భర్తీ చేసుకోవడానికి వీలు లేకుండా ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో నియామకాలపై గత పదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధం విధించడం దురదృష్టకరం. కానీ విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకోడానికి వీలుగా యుజిసి గుర్తింపు పొందిన ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలకు నిధులు మంజూరు చేస్తుంది. కానీ సిబ్బంది కొరత కారణంగా యుజిసి ఆశించిన ఫలితాలు పొందలేకపోతుంది. ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు కనుమరుగు కాకుండా ఉండేందుకు నియామకాలపై నిషేధాన్ని తొలగించేలా రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలి.

ఎ.సుధాకర్‌రావు విద్యానగర్

# పెన్షనర్లకు తీపి కబురు!

ప్రభుత్వ పెన్షనర్లకు వైద్య ఖర్చుల నిమిత్తం అయిన ఖర్చులను తిరిగి పొందేందుకు లక్షరూపాయల పరిమితిని రెండు లక్షలకు పెంచుతూ జి.ఓ.నెం. 997 ద్వారా ఉత్తర్వులిచ్చారు. జూలై 2008 నుంచి ఇప్పటివరకు 6.5 శాతం కరవుభత్యం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు. పెన్షనర్లకు ఈ రెండు జి.ఓలు ఎంతో ఊరటనిస్తాయి, వీటిని పెన్షనర్లు పీలుసుబట్టి ఉపయోగించుకోవచ్చు.

పి.జితేంద్రనాథ్‌బాబు నెల్లూరు

# నెల్లూరు ముచ్చట్లు

విశేషములు

## దడబడలు సృష్టించిన శ్రీధరకృష్ణారెడ్డి!

ప్రజారాజ్యం పార్టీలో చేరి నెల్లూరు వచ్చిన ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి తన అనుచరులు, అభిమానులతో 26వ తేదీ నగరంలో నిర్వహించిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకొంది. వర్షం పడుతున్నా వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు, అందులోనూ మరీ ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్టోన్‌హౌస్‌పేట నుంచి ఆత్మకూరు బస్టాండ్, కనక మహల్, గాంధీబొమ్మ మీదుగా ప్రదర్శన విఆర్‌సి వరకు సాగింది. ఇక్కడ తన అభిమానుల నుద్దేశించి శ్రీధర కృష్ణారెడ్డి మాట్లాడుతూ చిరంజీవి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్న వుద్దేశ్యంతో ప్రజారాజ్యం పార్టీలో చేరినట్లు చెప్పారు. ప్రజారాజ్యంలో చేరిన నెల్లూరు నాయకులంతా నగరంలో ప్రదర్శనలు నిర్వహించారు. వీటన్నింటిలోకి అత్యుత్తమ ప్రదర్శన శ్రీధరకృష్ణారెడ్డిదని చెప్పుకోవచ్చు. దీనిలో బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి, బ్రహ్మంగుప్త, స్పందన ప్రసాద్, పద్మానాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకాను పొగిడిన కమీషనర్

నెల్లూరు కార్పొరేషన్ కమీషనర్ ఆంజనేయులు ఎమ్మెల్యే వివేకానంద రెడ్డిని తెగపొగిడారు. మునిసిపల్ వుద్యోగులకు బ్యాంకుల ద్వారా జీతాలు అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో 24వ తేదీ కార్పొరేషన్ ఆఫీసులో వుద్యోగులు సిఎంకు ధన్యవాదాలు చెప్పే సభను ఏర్పాటుచేశారు. ఈ సభకు వివేకానందరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభలో కమీషనర్ మాట్లాడుతూ ఈ ఉత్తర్వులు ఇప్పించడంలో వివేకానందరెడ్డి కృషి వర్ణించలేం. నేనైతే ఆయన మునిసిపల్ శాఖ మంత్రి అవుతారని భావించాననడంతో సభలోని వుద్యోగులే ఏమిటీ మునగ చెట్టు ఎక్కించడమని చెవులు కొరుక్కున్నారు. ఎమ్మెల్యే భజన చేస్తే గదా నాలుగు రూకలు వచ్చేది; నాలుగేళ్లు వుండేది.



SHANKAR AUTOMALL
TAFE
ట్రాక్టర్స్, స్పేర్ కంపెనీ డీలర్
Your's Sankar : 98490 48384
Opp : Town Hall, Nellore.


## వంకాయలు కిలో 50రూపాయలు!

నెల్లూరు పరిసర ప్రాంతాల్లో పండే తెల్లవంకాయలంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి. కూరగాయల రేట్లు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో నెల్లూరు వంకాయలు 23వ తేదీ ఏకంగా కిలో 50 రూపాయలుగా అమ్మారు. వంకాయలు గతంలో ఎప్పుడూ ఇంత రేటు పలకలేదు. కడప, చిత్తూరు జిల్లాల నుంచి వచ్చే వంకాయలు మాత్రం ఎసి మార్కెట్‌లో 30 రూపాయలకు దొరుకుతున్నాయి. మార్కెట్ బయట బుట్టల్లో పెట్టి అమ్మే వంకాయల ధర విని ఆశ్చర్యపోని నెల్లూరీయులు లేరు.

## ఓటర్ల జాబితా గందరగోళం!

జిల్లాలో ఓటర్ల జాబితా తయారీలో గందరగోళం సమసిపోయేట్లు లేదు. ఈ యేడాది సెప్టెంబర్ 30వ తేదీ ప్రకటించిన జాబితాలో పలువురి ఓటర్ల పేర్లు, ఫోటోలు లేవు. దీంతో అక్టోబర్ 25వ తేదీ నుంచి ఓటర్ల జాబితాలో పేర్లు వుండే వారికి ఫోటోలను నవంబర్ 23వ తేదీ వరకు తీస్తామన్నారు. కానీ ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు సక్రమంగా చేపట్టలేకపోయారు. నవంబర్ 15వ తేదీ నుంచి ఓటర్ల జాబితాలో పేరున్న వారి ఫోటోలను కొన్నిచోట్ల స్వీకరించారు. ఇప్పటి వరకు సేకరించిన పేర్లు, ఫోటోలతో డిసెంబర్ 3వ తేదీ జాబితా ప్రచురిస్తామని, వీటిలోనూ పేర్లు, ఫోటోలు లేని వారు డిసెంబర్ 3వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చంటున్నారు డిఆర్వో జయరామయ్య. తాము పలుసార్లు దరఖాస్తులు చేసినా జాబితాలో పేర్లు వుండడం లేదనేది జనం ఆరోపణ. రాష్ట్ర ఎన్నికల కమీషన్ తన వెబ్‌సైట్‌లో పెట్టిన ఓటర్ల జాబితాలు తప్పులతడికలుగా వున్నాయి. వీటన్నింటిని సరిదిద్ది ఎప్పటికి వివాదాలు లేకుండా చేస్తారన్నది వేయి డాలర్ల ప్రశ్నే!

## సండేమార్కెట్‌లో గొడవ

నెల్లూరు సండే మార్కెట్‌లో 27వ తేదీ మధ్యాహ్నం గొడవ జరిగింది. కోటమిట్ట ప్రాంతానికి చెందిన దంపతులు మార్కెట్‌కు గొడుగు కొనను వచ్చారు. షాపు యజమాని చెప్పిన రేటు; కొనేందుకు వచ్చిన వారు అడిగిన రేటు విషయమై వాగ్వివాదం జరిగింది. మార్కెట్ వ్యాపారస్తులు ఏకమై దంపతులపై దాడి చేయడం, వారు ఈ విషయం కోటమిట్టకు వెళ్లి చెప్పడంతో అక్కడ నుంచి వచ్చిన యువకులు మార్కెట్‌లోని షాపుల్లో వస్తువులు తీసిబయట వేసి రభస చేశారు. వ్యాపారం చేసుకొనే వారికి దుందుడుకుతనం పనికి రాదు.

## చింతామోహన్ చిటపట!

26వ తేదీ జరిగిన జిల్లా సమీక్షాకమిటీ సమావేశంలో తిరుపతి ఎమ్పీ చింతామోహన్ సంధించిన ప్రశ్నలకు జిల్లా అధికారులు సమాధానాలు చెప్పలేక నీళ్లు నమిలారు. ఉపాధిహామీ పథకం, తాగునీటి కొరతపై చింతామోహన్ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రజలు తాగునీటిని వర్షాకాలంలోను కొనుగోలు చేసి తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా జాతీయ ఉపాధిహామీ పథకం సంకల్పాన్ని, లక్ష్యాలను అధికారులు నీరుగార్చారని విమర్శించారు. సమావేశపు అజెండాలో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ ప్రస్తావన ఎందుకు చేర్చలేదని చింతా నిలదీసే సరికి కలెక్టర్ సమాధానం చెప్పలేకపోయారు. వేదికపై వున్న రాష్ట్ర మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఆనం రామనారాయణరెడ్డిలు ఈ విషయమై నోరు మెదపకపోవడంతో సమావేశంలో నిశ్శబ్దం నెలకొంది.


TIN No. 28733647273
అమ్మ ఫర్నిచర్స్
"A House of Life style furnitures"
ఫైనాన్స్ సదుపాయం కలదు. All Credit Cards Accepted


## రంగడికి నాలుగు కోట్లు!

తల్పగిరి రంగనాధస్వామి దేవస్థానం అభివృద్ధికి పర్యాటక శాఖ నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని దేవస్థానం ఛైర్మన్ పత్తి రవీంద్రబాబు చెప్పారు. దేవస్థానంలో వాస్తురీత్యా సక్రమంగా లేని వెంకటేశ్వరస్వామి గుడి ఎత్తు పెంచడం, గోపురం నుంచి దేవస్థానంలోనికి వెళ్లే మార్గంలో శ్లాబు, ప్రహరీ గోడ ఎత్తు పెంచడం, గుడి ప్రక్కన ఆడిటోరియం నిర్మాణం చేపడుతామన్నారు. తిక్కన పార్కు ఆధునీకరణతోపాటు తులసి వనాన్ని పెంచుతామన్నారు.

## పొగతోటలో తరచూ విద్యుత్‌కోత

నెల్లూరు నగరం నడిబొడ్డు ప్రాంతమైన పొగతోటలో రోజు ఐదారు సార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. చాలా రోజులుగా ఈ సమస్య వుంది. దీన్ని పరిష్కరించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖాధికార్లకు లేదా?

## వర్షం

బంగాళాఖాతంలో తమిళనాడు ప్రాంతంలో పుట్టిన 'నిషా' తుపాన్ తీరం దాటిన ప్రభావం వల్ల జిల్లాలో 25, 26 తేదుల్లో ఓ మోస్తరు వర్షం పడింది. చలిగాలులు కూడా వీయడంతో జనం ఇబ్బంది పడ్డారు.

## మరణాలు

వెంకటాచలం మండలం గుడివిందపూడి వాస్తవ్యులు మన్నెమాల రామిరెడ్డి(74), 18వ తేదీ హైదరాబాద్‌లో మరణించారు. రామిరెడ్డి ఎల్.ఎం.బి బ్యాంకుతోపాటు నాబార్డులోనూ పనిచేశారు. ప్రపంచ బ్యాంకుకు కన్సల్టెంట్‌గా 15 ఏళ్లు వుండినారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు.

***

జమీన్‌రైతు ప్రెస్ వర్కర్‌గా ఎన్నో సంవత్సరాలు పనిచేసిన పెరుగుపల్లి శ్రీనివాసులు 22వ తేదీ మరణించారు. ఆయనకు ఒక కొడుకు, కుమార్తె వున్నారు.

ఆత్మీయులను కోల్పోయిన పై రెండు కుటుంబాల వారికి మా సానుభూతి.

***


బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్ : 2331133, 2327611




శ్రద్ధాంజలి



నెల్లూరు వెంకటసుబ్బమ్మ గారు

మా మంచి అమ్మ
నెల్లూరు వెంకటసుబ్బమ్మ
92 ఏండ్ల పరిపూర్ణ వయస్సులో
23తేది సర్గస్తురాలైనది.
ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తూ
ఉత్తరక్రియలు
3-12-2008 తేది బుధవారం సాయంత్రం శివాప్రీతీ
4-12-2008 తేది బేస్తవారం ఉదయం శివోద్యాపన
(పెద్దకర్మ) నెల్లూరు, దర్గామిట్ట, రెవెన్యూకాలనీలో
మా స్వగృహమున జరుగును.
కావున బంధుమిత్రులకు తెల్పడమైనది.
- నెల్లూరు వెంకటశేషగిరిరావు





శ్రీ రామిరెడ్డి గజేంద్రరెడ్డిగారు
పడుగుపాడు, కోవూరు మండలం.
మరణం : 16-11-2008

ఉత్తరక్రియలు

మా అభివృద్ధికి నిరంతరం కృషిచేసి, మాకు ఉన్నతస్థాయిని కల్పించి
మార్గదర్శకులుగా నిలచిన మహోన్నత వ్యక్తి
శ్రీ రామిరెడ్డి గజేంద్రరెడ్డి గారు
తేది 16-11-2008 ఆదివారం పరమపదించారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

: పెద్దకర్మ :
తేది 04-12-2008 గురువారం నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, పడుగుపాడు లోని
మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

కుమారులు - కోడళ్లు
రామిరెడ్డి కృష్ణారెడ్డి - శశికళ
రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి - మైథిలి
రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి - కృష్ణవేణి
రామిరెడ్డి మధుసూధనరెడ్డి - భారతి

భార్య
రామిరెడ్డి కౌసల్యమ్మ

కుమార్తె - అల్లుడు
కొల్లుకుదురు సదియా - చంద్రశేఖరరెడ్డి
మరియు మనుమలు - మనుమరాండ్రు



# జనార్దనరెడ్డి సమర్థతకు చెరిగిపోని సంకేతం!

**వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజిని సందర్శించి ముగ్ధులైన ఇంజనీరింగ్ నిపుణులు.**

జలయజ్ఞం ప్రాజెక్ట్‌ల రూప శిల్పులైన ఇంజనీరింగ్ నిపుణుల బృందం ఒకటి నాలుగు రోజుల క్రితం వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజిని సందర్శించింది. డిజైన్స్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ రాజు, ప్రభుత్వ సలహాదారు ప్రకాశరావు ఇందులో సభ్యులు. ఆ కట్టడం వారిని ముగ్ధులను చేసింది. పరిమాణంలో చిన్నదైనా, దీనివల్ల కలుగుతున్న ప్రయోజనం మాత్రం అపారమని అభిప్రాయపడ్డారు వారు. నేదురుమల్లి జనార్దనరెడ్డి వంటి సమర్థుడైన నాయకుడు లభించడం మీరు చేసుకొన్న అదృష్టం. మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో వుండి కూడా ఇంత చిన్న బ్యారేజి పని కోసం ఆయన పడిన తపన అంతా ఇంతా కాదు. సౌమ్యంగా మాట్లాడుతూనే, ప్రతి చిన్న పనీ వెంటబడి చేయించబట్టే, ఇది ఈ రూపు సంతరించుకొన్నది. బ్యారేజి సామర్థ్యం పెంచడం కోసం అదనపు గేట్లు బిగించేందుకు మా మీద ఆయన ఒత్తిడి తెచ్చి, సాధించుకొన్నాడు. నాయకుడిగా ఆయన సమర్థతకు స్వర్ణముఖి బ్యారేజి ఒక శాశ్వత సంకేతంగా మిగిలిపోతుందని చెప్పారు వారు. విద్యానగర్ విద్యాసంస్థల సముదాయం కూడా వారికి ఆశ్చర్యం కల్గించింది. పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాలలో కూడా ఇంత ఇంజనీరింగ్ ప్రతిభతో కూడిన భవనాలు లేవు. ఏదో ఒక రోజు ఇదే ఒక విశ్వవిద్యాలయంగా ఎదుగుతుందనే ఆకాంక్ష కూడా వ్యక్తం చేశారు ఆ ఇంజనీరింగ్ నిపుణులు.



ప్రజారాజ్యం పార్టీలో చేరాక నెల్లూరులో జరిపిన ప్రదర్శనలో తన అభిమానులతో ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి.

# నెల్లూరులో ఎవరు?

గెలిచే అవకాశం లేని ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వడం కుదిరే పని కాదని ముఖ్యమంత్రి తేల్చి చెప్తున్న పరిస్థితులలో ఆ కత్తికి బలయ్యేవారు నెల్లూరులో ఎవరు అన్న చర్చ జోరుగా నడుస్తున్నది. దానికి సమాధానం చెప్పవల్సింది ముఖ్యమంత్రి మాత్రమే. కానీ ఆయన ఇప్పుడిప్పుడే బయటపెట్టేట్లు లేదు. జిల్లా సమీక్షా సమావేశం జరిపితే, అందులో కొంత పొబిడి రావచ్చు. కానీ ఏ కారణం వల్లనో ఆ సమావేశాన్ని నెల రోజులకు పైగా వాయిదా వేస్తూ వస్తున్నాడు. దానితో ఎవరికి ముప్పో అర్థం కాక, ఎమ్మెల్యేలందరూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

నెల్లూరు జిల్లా నుంచి కనీసం నలుగురు ఎమ్మెల్యేలకు టిక్కెట్లు రాక పోవచ్చునన్నది పరిశీలకుల అంచనా. నెలవల సుబ్రహ్మణ్యం, ఆనం వివేకానందరెడ్డి, పట్టా ప్రకాశరావు, కాటం రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్లు ఈ జాబితాలో ప్రముఖంగా వినపడుతున్నాయి. ఇందులో ఎంత నిజం వుందో తెలియదు. వీరిలో నెలవల సుబ్రహ్మణ్యం, ఆనం వివేకానందరెడ్డి ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులు. అభిమానపాత్రులు. తమ

**ముఖ్యమంత్రి కత్తికి బలయ్యే ఎమ్మెల్యేలు జిల్లాలో ఎవరన్న చర్చ జోరుగా నడుస్తున్నది.**

సిఎం తమను మోసం చేయడన్న ధీమాతో వున్నారు వారు. కానీ గెలిచే అవకాశం లేదని సర్వేలో తేలితే, నా వాడని కూడా చూడనని ముఖ్యమంత్రి పదే పదే చెప్తుండడం వారిని కలవర పరుస్తున్నది. పైకి బాగా మాట్లాడుతూనే, అడిగిన పనల్లా చేసి పెడుతూనే, చివరలో కొంప ముంచుతాడేమోనన్న అనుమానం వారిలో వుంది. ఈ నాలుగుస్థానాలతో పాటుగా, ఆత్మకూరు విషయంలోనూ ముఖ్యమంత్రి తన అంతరంగాన్ని బయటపెట్టడం లేదు. స్వతంత్ర ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడును కాంగ్రెస్‌లోకి చేర్చుకొంటానని చెప్పడం లేదు. చేర్చుకోలేనని తేల్చడం లేదు. గాలిలో పెట్టి వున్నాడు. జిల్లాలో ఒక బిసి అభ్యర్థికి, ఒక సాన్ రెడ్డికి టిక్కెట్ ఇవ్వక తప్పేట్లులేదని కెవిపి రామచంద్రరావు చెప్తున్నాడట. ఆయన చెప్పడమంటే, ముఖ్యమంత్రి చెప్పినట్లే లెక్క. ఆ ఇద్దరు అదృష్టవంతులు ఎవరో తెలియదు. వారికి ఎక్కడ అవకాశం కల్పిస్తారో తెలియదు. నెల్లూరుటౌన్‌లో బిసి అభ్యర్థికి, ఆత్మకూరులో కొమ్మికి టిక్కెట్ ఇవ్వడం ద్వారా రెడ్లేతరులకు అవకాశం ఇవ్వవచ్చునని ఒక వూహ.


ప్రథమ వర్ధంతి



ఆప్యాయతానురాగాలతో మా ఉన్నతికి
అహర్నిశలు కృషిచేసిన మా ఇంటి దైవం

శ్రీ కారెంపూడి శ్రీనివాసులురెడ్డి గారి

ప్రథమ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ...

: ప్రథమవర్ధంతి :

తేది 3-12-2008 బుధవారం నెల్లూరు లక్ష్మీపురం,
డోర్‌నెం. 3-1-664 మా స్వగృహము నందు జరుగును ఫోన్ : 2323993, 98490 14059

భార్య : కారెంపూడి ప్రమీలమ్మ

కుమార్తె - అల్లుడు
లక్ష్మీప్రసూన - కోటంరెడ్డి ప్రతాప్‌రెడ్డి

కుమారుడు - కోడలు
కారెంపూడి చంద్రశేఖరరెడ్డి - అనూరాధ

మరియు మనుమలు - మనుమరాండ్రు - కుటుంబసభ్యులు


# మేయర్‌కు మార్గాలు మూసుకపోయాయి!

**ప్రభుత్వం నుంచి తొలగింపు ఉత్తర్వు వెలువడిన తర్వాత మేయర్ హైకోర్టుకు వెళ్లవచ్చు. కానీ అది వృధా ప్రయాస.**

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పులిమి శైలజారెడ్డి తన పదవిని కాపాడుకోవడానికి ఆరేడు నెలలుగా చేస్తున్న ప్రయత్నం ముగిసిపోతున్నది. ఆమెను గద్దె దింపడానికి రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి షోకాజ్ నోటీసు జారీ చేసింది. 25తేది ఆ నోటీసు అందుకున్న మేయర్, డిసెంబర్ 8తేది లోపల సమాధానం చెప్పాలి. అయితే ఆమె సమాధానాన్ని పట్టించుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి బలవంతం మీద జరుగుతున్న నాటకం కాబట్టి, ఆ తేది గడువు ముగియగానే ఆమె తొలగింపు ఉత్తర్వు వెలువడుతుందని భావించవచ్చు. ఇప్పటికే దీనిపై హైకోర్టులో న్యాయపోరాటం ముగిసింది కాబట్టి, పదవి కాపాడుకొనే మార్గాలు ఆమెకు మరేవి మిగిలి లేవు. ప్రభుత్వం నుంచి తొలగింపు ఉత్తర్వు వెలువడిన తర్వాత మాత్రమే మళ్లీ హైకోర్టుకు వెళ్లే అవకాశం వుంది. కానీ అది వృధా ప్రయాస. ఆరీ తీరి కోర్టు ఉత్తర్వు వచ్చే సమయానికి కొత్త మేయర్ నియామకం కూడా జరిగిపోయి వుంటుంది. ముఖ్యమంత్రి తలచుకొంటే మాత్రమే



మేయర్ పదవి నిలుస్తుంది. కానీ వివేకానందరెడ్డికి టిక్కెట్ ఎగ్గొట్టాలనే స్థిర నిర్ణయం తీసుకొన్న ముఖ్యమంత్రి ఆయన కోరిక ఖచ్చితంగా తీరుస్తాడు. కాబట్టి మేయర్ పదవికి నూకలు చెల్లినట్లే భావించవచ్చు.

# వెట్టి చాకిరి చేస్తున్న హోమ్‌గార్డులు



పోలీసుశాఖలో పనిచేస్తున్న హోమ్‌గార్డులు ప్రభుత్వమిచ్చే గౌరవ వేతనం తీసుకొంటున్నా ప్రజాప్రయోజనార్థం డ్యూటీలు చేయడం లేదు. పోలీసు అధికారుల ఇళ్లలో గొడ్డు చాకిరీ చేస్తున్నారు. పోలీసుశాఖలో ఆర్డర్లీ వ్యవస్థ రద్దుచేసినట్లు సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించినా నెల్లూరులో మాత్రం ఈ వ్యవస్థ కొనసాగుతూనే

**నెల్లూరులో ఏమిటీ దురాచారం**

వుంది. జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం 450 మంది హోమ్‌గార్డులు పనిచేస్తున్నారు. వీరు వాస్తవానికి ట్రాఫిక్ సరిదిద్దే డ్యూటీలు, రాత్రిపూట పోలీసులతో కలసి గస్తీ డ్యూటీలు, బందోబస్తు డ్యూటీలు చేసినందుకు రోజుకు వంద రూపాయలు గౌరవ వేతనం ప్రభుత్వం ఇస్తుంది. 450 మంది హోమ్‌గార్డుల్లో సగం మంది మాత్రమే చేయాల్సిన డ్యూటీల్లో కనపడుతుంటారు. మిగతా సగం మంది డిఎస్పీలు, సిఐలు, నెల్లూరులోని ఎఆర్ డిఎస్పీ, ఆర్ఐల ఇళ్ల వద్ద చాకిరి చేస్తున్నారు. వీరి పిల్లలను స్కూళ్లకు తీసుకెళ్లి వదలిరావడం, బజారుకు వెళ్లి కూరగాయలు, చిల్లర సామాన్లు తెచ్చి ఇవ్వడం, కుక్కలకు జాగింగ్ చేయించడం వంటి పనులన్నీ హోమ్‌గార్డులు చేస్తున్నారు. అమ్మగార్లకు కోపం వస్తే వీరి ఉద్యోగాలు ఊడిపోతాయి. హోమ్‌గార్డులుగా పనిచేస్తున్న యువతులకు పోలీసు అధికారుల వేధింపులు తప్పక పోయినా వీరు ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పుకోలేక పోతున్నారు. 50 శాతం మంది హోమ్‌గార్డులు అధికారుల ఇళ్లలో పని చేస్తున్నా, పోలీసుల రికార్డుల్లో మాత్రం రకరకాల డ్యూటీలు చేస్తున్నట్లు చూపిస్తున్నారు. వెట్టిచాకిరికి ప్రతిరూపమైన ఆర్డర్లీ వ్యవస్థ నుంచి జిల్లాలోని హోమ్‌గార్డులకు విముక్తి కల్పించను ఎస్పీ గారు ఓ కార్యాచరణను రూపొందించాల్సిన అవసరం లేదంటారా?




# అంగట్లో అంగన్‌వాడీ పోస్టులు!

జిల్లాలో ఖాళీగా వున్న అంగన్‌వాడీ పోస్టుల ఎంపికలనూ దళారులు, చోటా నేతలు తమకు అనుకూలంగా మలచుకొన్నారు. నిబంధనలు, అర్హతలకు పాతరవేసి ఎమ్మెల్యేల సిఫార్సుతో పోస్టులకు ఎంపికలు జరుగుతుండడం, వేలాది రూపాయలు చేతులు మారుతుండడంతో ప్రతి సంవత్సరంలాగే ఈ దఫా ఎంపికలలోనూ దళారుల హవా కొనసాగి ఇంటర్వ్యూలు ప్రహసనంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలను నియమిస్తుంటారు. ఈ నియామకాల్లో దళితులు, గిరిజనులను ఎంపిక చేయడం ద్వారా వారికి ఉపాధి కల్పించాలన్నది ప్రభుత్వ ఆశయం. అయితే అధికారుల తీరు, నేతల రికమెండేషన్లతో అంగన్‌వాడీ కార్యకర్తల ఎంపికలు జరుగుతుండడం వల్ల అర్హులకు ఉపాధి దొరకని పరిస్థితి నెలకొంటున్నది. జిల్లా వ్యాప్తంగా 70 అంగన్‌వాడీ పోస్టులు

**నియమ నిబంధనలకు పాతర**

ఖాళీగా వున్నాయి. గతంలోనూ అనేక పోస్టులు భర్తీకానందువల్ల ఈసారి అర్హతలలో ప్రభుత్వం కొన్ని సడలింపులు ఇచ్చింది. గతంలో విద్యార్హత 10వ తరగతిగా వుండగా దానిని 8వ తరగతి వరకు తగ్గించింది. వయోపరిమితిని 22 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వరకు సడలించింది. వీటితోపాటు కొన్ని నియమనిబంధనలు రూపొందించింది. అంగన్‌వాడీ కార్యకర్తలుగా చేరేవారు స్థానికంగా స్థిర నివాసం వుండాలని, ఆ గ్రామంలోని కోడలై వుండాలని, తల్లుల కమిటీ తీర్మానించి ఆయా పంచాయితీ ఆమోదించిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వాల్సివుండగా దీనికి భిన్నంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, చోటా నేతలు, దళారులు చెప్పిన వారికే పోస్టింగులిస్తూ పేరుకే ఇంటర్వ్యూలు జరుపుతున్నారని ఈ పోస్టుల కోసం వచ్చిన పలువురు మహిళలు వాపోతున్నారు.

శ్రద్ధాంజలి

మానవత్వానికి ప్రతిరూపం మీరు
దాతృత్వానికి కొలబద్ద మీహృదయం
ప్రజాసేవకు ప్రతీక మీ జీవితం

కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి గారి

(పార్లమెంటు మాజీసభ్యులు - ఒంగోలు)

13వ వర్ధంతి సందర్భంగా

వారి పవిత్రాత్మకు శాంతికలగాలని ప్రార్థిస్తూ...

కుటుంబసభ్యులు మరియు అభిమానులు



కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి గారు

పార్లమెంటు మాజీసభ్యులు - ఒంగోలు

జనన 26-11-1947 మరణం 01-12-1995

తేది 1-12-2008 సోమవారం ఉదయం 11-00 గంటల నుండి

నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ రాఘవకళ్యాణ మండపము నందు

అన్నదాన కార్యక్రమం జరుగును.

# గ్రామాలకు రాజ్యలక్ష్మమ్మ

వెంకటగిరి, వఝిలి మండలాల్లోని పలు ప్రాంతాలలో మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ పాల్గొని పలు ప్రారంభోత్సవాలు చేయడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొదటగా కోలితోటలో వెలసిన వెంచమ్మ దేవత ఆలయానికి వెళ్ళారు.

## ప్రారంభోత్సవాలు... శంకుస్థాపనల్లో బిజీ

అక్కడ దేవత పూనిన భక్తులు ఇద్దరు మంత్రితో మాట్లాడుతూ ఆలయంలో మౌలిక వసతులు కల్పించాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఒకదశలో వారు నన్ను చూడమ్మా అని మంత్రికి చెప్పడంతో నిన్ను చూడడానికే వచ్చానమ్మ అని రాజ్యలక్ష్మమ్మ వినయంగా బదులిచ్చారు. భక్తుల సౌకర్యాలను దృష్టిలో వుంచుకొని రోడ్లను మంజూరు చేశామని చెప్పారు. అక్కడ భక్తులకు పెట్టే భోజన

కొరవ 14వ పేజీలో



సేదలకు ఖిల్లస్థలాలు ఖిమ్మాలని నెల్లూరు కలెక్టరేట్ వద్ద సిపిఎం కార్యకర్తల ధర్నా

# కృష్ణపట్నంలో ఉప్ప ఉత్పత్తికి బ్రేక్!

రాష్ట్రంలోనే ఉప్పు ఉత్పత్తిలో ప్రత్యేకస్థానం కల్గిన కృష్ణపట్నంలో ప్రస్తుతం జరుగుతున్న పారిశ్రామికీకరణ ప్రభావం వల్ల ఉప్పు ఉత్పత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. కృష్ణపట్నంలో నాణ్యమైన ఉప్పు లభించడంతో రాష్ట్ర వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందింది. ఇతర జిల్లాలతోపాటు ప్రక్క రాష్ట్రాల వారు సైతం ఇక్కడి ఉప్పును కొనుగోలు చేసేవారు. బ్రిటీష్ హయాంలోనూ ఉప్పుసాగు పరిశ్రమకు గుర్తింపు పొందిన ఈ ప్రాంతం ఇప్పుడు అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల వలన తీవ్ర విఘాతాన్ని ఎదుర్కొంటున్నది. ఇది ఉప్పు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. గత మూడునాలుగేళ్లుగా ఉప్పు ఉత్పత్తిని పరిశీలించినట్లయితే

## పారిశ్రామికీకరణే కారణం

ఇది తెలుస్తుంది. కృష్ణవట్నంలో 1000 ఎకరాలలో ఉప్పును సాగు చేస్తున్నారు. సాలీనా సగటు ఉత్పత్తి 15వేల టన్నులకు పైగా వుంటుంది. దీనిని పరిశ్రమగా గుర్తించిన నాటి నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా 2వేల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం భూసేకరణ చేపట్టడంతో ఉప్పు ఉత్పత్తి తగ్గిపోతున్నది. లైసెన్సుదారులకు భూమిని స్వాధీనం చేసుకొనేందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం మరో ప్రాంతంలో భూములను చూపెడుతున్నా వారు ఆసక్తి చూపడం లేదు. దూరంగా వున్న భూములను సాగులోకి తీసుకరావాలంటే అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని సాగుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కూలీల కొరత వీరిని వెంటాడుతోంది.

కొరవ 14వ పేజీలో


# వరిపైరుకు తెగుళ్లు!

జిల్లాలోని రైతాంగం వరి పైరుకు సోకుతున్న తెల్ల తెగులు, ఎర తెగులుతో ఆందోళన చెందుతుంది. ఈ తెగుళ్లు సోకిన పైరుకు ఏమందులు వాడాలో, ఏమి పిచికారి చేయాలో తెలియక రైతులు పతమతమవుతున్నారు. సకాంలో వర్షాలు పడక ఆందోళన

## వ్యవసాయాధికారులు ఏం చేస్తున్నట్లు?

చెందుతున్న రైతాంగానికి తెగుళ్లు సోకి పంటలు నాశనమవుతుండడంతో దిక్కుతోచని స్థితి ఎదురౌతున్నది. అప్పో సొప్పో చేసి రసాయనిక ఎరువులను వేసిన రైతులు, తెగుళ్లు సోకిన పైర్లకు క్రిమిసంహారక మందులను తీసుకొని వచ్చి పిచికారి చేస్తున్నా తెగుళ్లు తగ్గడం లేదు. మరోవైపు పైరుతోపాటు కలుపు అధికంగా మొలవడంతో ఈ ఏడాది కలుపు తీసేందుకు కూలీలు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత

కొరవ 14వ పేజీలో



నెల్లూరు తిప్పరాజు వెంకటసుబ్బయ్య సత్రంలో ఆధ్యాత్మిక ఉపన్యాసం ఇస్తున్న గణపతి సచ్చిదానందస్వామి.



గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా కావలిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జనహిత చారిటబుల్ ట్రస్టు తరపున స్కూల్ పిల్లలకు బహుమతులు పంచుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోటీశ్వరరెడ్డి.

# బుచ్చిరెవిన్యూ లీలలు వర్ణింపతరమా?

కాకి అరుస్తూ వుంటుంది, కరవాడు ఎందుతుంటుంది. అన్న తీరులో వుంది బుచ్చిరెడ్డిపాళెంలోని తహశీల్దార్ కార్యాలయం పరిస్థితి. ఎంతగా ఆ కార్యాలయ సిబ్బంది అవినీతి గురించి కథనాలు పత్రికల్లో వెలువడుతున్నా, పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నా కార్యాలయ సిబ్బందిలో ఏమాత్రం మార్పులేదు. తహశీల్దార్‌కు చీమకుట్టినట్లయినా లేదు. సిబ్బంది మరింత బాహాటంగా ఒక్కో పనికి ఒక్కోరేటుపెట్టి దబాయించి మరీ వసూలు చేస్తున్నారు. తహశీల్దార్, సీనియర్ అసిస్టెంటు మల్లీశ్వరిలు చేస్తున్న వసూళ్లు రెండింతలు అయ్యాయి తప్ప ఏమాత్రం లంచాల గడ్డి కరిచే పనులకు స్వస్తి చెప్పడం లేదు. ప్రస్తుతం రేషన్ ఇచ్చేందుకు అవసరమైన పుస్తకాలలో

## దబ్బులిస్తే ఏపనైనా చేస్తారు

స్టాంపులు వేసి ఇచ్చేందుకు వెలవెలా రెండు వందల రూపాయల లెక్కన ప్రతి ఒక్క దీలరు రంచనుగా ఇవ్వాల్సిందే. కార్యాలయంలో కాగితం అటు నుంచి ఇటు కదలాలంటే చేతులు తడపాల్సిందే. ఎవరైనా అడిగినంత ఇచ్చుకోలేమని అంటే వారిని దబాయించి మరీ పిండుకొంటారు. రేషన్‌కార్డులకు సంబంధించి కార్డులు ప్రస్తుతం ఇవ్వడం

కొరవ 14వ పేజీలో

# మత్స్యకారులపై అమిత ప్రేమ

ఖైముక్ తుఫాను తాకిడికి సముద్రతీర ప్రాంతాలు, పట్టపుపాళాలు అతలాకుతలం అయ్యాయి. విలువైన వలలు, బోట్లు, ఇంజన్లు కొట్టుకొనిపోయి, చెడిపోయి మత్స్యకారులు చితికిపోయారు. మత్స్యకారుల వేట సామాగ్రి సముద్రం పాలు కావడంతో రాజకీయ పార్టీలకు మంచి అవకాశం లభించినట్లయింది. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో వివిధ పార్టీల నేతలు ఓట్లకోసం పట్టపు పాళాలను వేదికగా చేసుకొన్నారు. బాధితులను పరామర్శించడంలో ఒకరితో ఒకరు పోటీలు పడుతున్నట్లు కన్పిస్తుంది. అందరికంటే ముందు వరుసలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి వున్నారు. తోటపల్లి గూడూరు, ఇందుకూరుపేట, ముత్తు

## సర్వేపల్లి నేతల జిమ్మిక్కు

కూరు మండలాల తీరప్రాంత గ్రామాలలో కలియతిరిగిన ఆయన ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. సునామి సంభవించినవుడు స్వచ్ఛందసంస్థలే ఆదుకొన్నాయని, కృష్ణవట్నం పోర్టు వలన ఉపాధికోల్పోయిన వారికి ప్యాకేజీ ప్రకటించకపోవడం పట్ల ధ్వజమెత్తారు. ప్రజారాజ్యం పార్టీ నేత సివి.శేషారెడ్డి ఆయా ప్రాంత మత్స్యకార్లతో గత పాత

కొరవ 14వ పేజీలో



ఆత్మకూరు నియోజకవర్గంలో రైతు సమస్యలను పరిష్కరించాలంటూ పాదయాత్ర చేపట్టిన ప్రజారాజ్యం పార్టీ నాయకుడు తూమాటి శశిధర్‌రెడ్డి.



స్కూళ్లలో మధ్యాహ్న భోజనాన్ని వండే బాధ్యతలను తమ నుండి తప్పించి ఇస్కాన్ సంస్థకు ఇవ్వడాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు.

# ఆధునిక పోకడల్లో వెంకటగిరి చేనేతలు

వెంకటగిరి చేనేతపరిశ్రమకు దేశ విదేశాలలో ఎంతో పేరు ప్రఖ్యాతులు వున్నాయి. అలాంటి ప్రాచీన వెంకటగిరి చేనేతపరిశ్రమ నేడు ఆధునిక ఒరవడిని అలవరచుకొని, నవ్యత వైపు పయనిస్తోంది. చేయి తిరిగిన నేతన్నలు ప్రస్తుత ట్రెండ్‌కి అనుగుణంగా ఉత్పత్తులను తయారుచేస్తున్నారు. డ్రస్ మెటీరియల్స్, వాల్ హ్యాంగింగ్స్ వంటి పలు కొత్త రకాల తయారీని నేత కార్మికులు చేపట్టారు. ఆకట్టుకొనే డిజైన్ల రూపకల్పనకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వినియోగిస్తుండడంతో చేనేత పరిశ్రమ కొత్త పుంతలు తొక్కుతున్నది. గతంలో కార్మికులు వారి అనుభవంతో డిజైన్లు రూపొందించేవారు. అటుతర్వాత గ్రాఫ్ కాగితంపై చుక్కలతో డిజైన్లు వేసే నైపుణ్యం సాధించారు. ఇప్పుడు కంప్యూటర్ ద్వారా కొత్త డిజైన్లు రూపొందిస్తున్నారు. పంచింగ్ మిషన్‌కు కంప్యూటర్‌ను అనుసంధానం చేసి జాకార్డు అట్టలను అందిస్తున్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమలో జాకార్డు, దాని విధానాలు అమలులో వున్నాయి. వీటిని గతంలో చేతితో తయారుచేసేవారు. ప్రస్తుతం యువతరం కంప్యూటర్ ద్వారా జాకార్డులను తయారుచేయడం అభివృద్ధి చెందిన పరిజ్ఞానానికి నిదర్శనం. కొనుగోలుదారుల అభిరుచిని దృష్టిలో వుంచుకొని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని యువకులు చెబుతున్నారు.

**కంప్యూటర్ పరిజ్ఞానంతో అద్భుత జరీ-దీరల రూపకల్పన**

## పారిశుద్ధ్యం పాతర

కోట మండలం, చుట్టు ప్రక్కల గ్రామాలలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా వుండడంతో ప్రజలు పలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాలకు గ్రామాలు మురికికూపాలుగా మారాయి. చెత్తాచెదారం పేరుకపోయి దుర్గంధం వెదజల్లుతోంది. నివాసాల మధ్య పందులు స్వైరవిహారం చేస్తుండడంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. వ్యాధులను నివారించేందుకు, చెత్తను తొలగించి బ్లీచింగ్, బావులు, ట్యాంకులలో క్లోరినేషన్ చేసేవారు లేకపోవడంతో పలువురు రోగాల బారిన పడుతున్నారు. మండలంలోని కేశవరం, మద్దాలి, చిట్టేడు, రుద్రవరం, ఊనుగుంటపాళెం, గూడలి, తిన్నెలపూడి, కోట, కర్లపూడి, తిమ్మనాయుడుపాళెం, వెంకన్నపాళెం, పుచ్చలపల్లి, చెందోడు,

తొరవ 14వ పేజీలో

# ఆత్మకూరులో వరుసే దొంగతనాలు

ఆత్మకూరు పట్టణంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు హడలిపోతున్నారు. ఏరోజు ఎక్కడ దొంగతనం జరుగుతుందోనని కంటి మీద కునుకులేని పరిస్థితి నెలకొనింది. ఈ చోరీల్లో పెద్ద

**కుంభకర్ణ నిద్రలో పోలీసులు**

ఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో సహా నగదు కూడా అంతే మొత్తంలో అపహరణకు గురౌతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. గడిచిన రెండువారాల్లో 15పైగా దొంగతనాలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టాల్సిన పోలీసులు తమకేమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుడడంతో ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ దొంగలు జొరబడని పంటవీధిలో కూడా ఇటీవల కాలంలో దొంగతనాలు జరగడం స్థానికుల్ని కలవరపరుస్తోంది. నాలుగు భారీ దొంగతనాలు ఈ వీధిలో జరిగాయి. అర్ధరాత్రి రెండు గంటల సమయంలోనే ఈ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నట్లు ప్రజలు అనుమానిస్తున్నారు. పట్టణంలోని సోమశిల సెంటర్ వద్ద వున్న బ్రాందీ దుకాణంలో, బిఎస్ఆర్ సెంటర్ వద్ద వున్న ఇందిరా సీడ్స్‌లో

తొరవ 14వ పేజీలో

# గూడూరు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి కలేనా?

గూడూరు ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కలగానే మిగిలేటట్టు వుంది. అదిగో ఇదిగో అని నేతలు చెప్తున్న మాటలు నీటి మూటలుగానే వుంటున్నాయి తప్ప అమలు కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వంపై రైల్వేశాఖ, రైల్వే శాఖపై రాష్ట్రప్రభుత్వం పరస్పర ఆరోపణలు చేసుకొంటూ కాలం వెళ్లదీస్తున్నారు తప్పితే బ్రిడ్జికి సంబంధించి పూర్తిస్థాయి సర్వే ఇంతవరకు జరగలేదు. ఎక్కడ నుంచి ఈ బ్రిడ్జి నిర్మాణం జరపాలన్నదే జటిలంగా వుంది. ఐసిఎస్‌రోడ్డు మీదుగా వినాయకుని గుడి వద్ద నుంచి చెన్నై - తిరుపతి రైలు మార్గాల మీదుగా అవతలవైపుకు వేసేందుకు వీలుగా అధికారులు సన్నాహాలు చేస్తే ఆ ప్రాంతంలోని భవనాల యజమానులు దీనిని అడ్డుకొంటున్నారు. తమ గృహాలు కోల్పోవాల్సి వస్తుందని అభ్యంతరాలు తెలుపుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి మొదటి విడతగా రైల్వేశాఖ 16కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌అండ్‌బిశాఖ ద్వారా 36కోట్ల రూపాయలు విడుదల చేసినా పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదు. దీని వలన గూడూరు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, నేతలు తగిన

**నిధులు విడుదలైనా పనులు చేయరేమి?**

విధంగా స్పందించనందునే ఈ బ్రిడ్జి పనులు ప్రారంభం కాలేదని ప్రజలు వాపోతున్నారు. మరోవైపు నగరంలోని రోడ్లు దెబ్బతిని గుంటలమయంగా వున్నాయి. వీటికి మరమ్మత్తులు చేయించేందుకు అధికారులు తగిన శ్రద్ధ చూపక పోవడం పట్ల పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## డాక్టర్ లంచావతారం!

వైద్యుడిని భగవంతునితో సమానంగా గౌరవిస్తారు. ప్రజల నుంచి అంతటి గౌరవ మర్యాదలు అందుకొన్న డాక్టర్లు లంచాలకు కక్కుర్తిపడి ప్రజల్లో చులకనవుతున్నారనేందుకు మైపాడు పిహెచ్‌సి వైద్యుడు ధనుంజయరావు అవినీతిని చెప్పుకోవచ్చు. రెవిన్యూ వాళ్లు జారీ చేసిన తెల్లరేషన్ కార్డులలో వయసులో వున్న తేడాల వలన వృద్ధాప్య పింఛను వయోనిర్ధారణకు డాక్టర్ సర్టిఫై చేయాల్సి వుంటుంది. దీనిని ఆసరా చేసుకొని ఇందుకూరుపేట మండలం మైపాడుకు చెందిన ఈ డాక్టర్ ఎవరినీ వదలకుండా బలవంతంగా కమీషన్ దండుకొంటున్నాడు. ఆయనకు స్థానికంగా వున్న కొందరు అధికారపార్టీ నాయకుల అండదండలు వుండడంతో ఈ నీచానికి పాల్పడుతు

తొరవ 14వ పేజీలో

# ముందడుగులేని ఇందిరమ్మ!

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు సంగం మండలంలో నత్తనడకన సాగుతున్నాయి. అన్నిచోట్ల మొదటివిడత, రెండవ విడత పూర్తయి మూడవ విడత

**సంగంలో సంగతిది**

ఇళ్ల నిర్మిస్తుంటే ఈ మండలంలోని పలు ప్రాంతాలలో ఇంకా మొదటి విడతగా చేపట్టిన గృహనిర్మాణాలు పూర్తి కాలేదు. అధికసంఖ్యలో ఇళ్ల బేస్ మెంటు, శ్లాబ్ లెవల్లో నిలిచిపోయి వున్నాయి. గృహనిర్మాణాలకు సంబంధించి సకాలంలో బిల్లులను ఆ శాఖ అధికారులు మంజూరు చేయక పోవడంతో లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఎఇ, వర్క్‌ఇన్స్‌పెక్టర్ల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా బిల్లులు మంజూరు చేయడం లేదని, కొన్నిచోట్ల ఆయాప్రాంతాల రాజకీయ నాయకుల సిఫార్సుతో ఇష్టానుసారంగా బిల్లులు చెల్లిస్తూ, తమకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదని పలు గ్రామాలకు చెందిన ఇందిరమ్మ లబ్దిదారులు వాపోతున్నారు.




సాయిరాట్ క్లినిక్ & టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

ఆర్టీసి బస్టాండ్ ప్రక్కన, శోధన్ నగర్, నెల్లూరు. ఫోన్ : 0861 - 2301980, 9346636434



డా॥ సుధాకర్ గారితో శ్రీరామరాజు-పుష్పలత

మాకు వివాహమై 13 సం॥లు అయినా సంతానం కలుగలేదు. నెల్లూరులోని **సాయిరాట్ క్లినిక్ & టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్**లో చికిత్స చేయించుకొన్న అనంతరం తక్కువ ఖర్చుతో పండంటి పాప పుట్టింది. మాకు సంతాన భాగ్యం కల్పించిన డా॥ సుధాకర్, డా॥ విజయలక్ష్మి గార్లకు హాస్పిటల్ 12వ వార్షికోత్సవం సందర్భంగా మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.



డా॥ M.సుధాకర్
M.B.B.S., M.S., (Gen.Rusala) FCCP

**ఉచిత వైద్య శిబిరం**

వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో సంతానం లేని దంపతులకు స్కానింగ్ మరియు అన్ని పరీక్షలు ఉచితంగా చేయబడును. ఈ అవకాశం అందరూ వినియోగించుకోవల్సినది.

బడబాగ్ని శ్రీరామరాజు - పుష్పలత
అల్లూరు.

12వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# గర్జించిన యాదవులు




నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన యాదవ గర్జనకు హాజరైన నాయకులు.

జిల్లా యాదవ మహాసభ నేతృత్వంలో యాదవ గర్జన టౌన్‌హాలులో నవంబర్ 22న జరిగింది. అన్నిరంగాలలో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ జరిగిన ఈ గర్జనకు అధికసంఖ్యలో జిల్లాలోని యాదవులు హాజరయ్యారు. యాదవులంతా ఐక్యంగా వుండి రాజకీయంగా ఎదగాలని, ఎన్నికలలో అధిక సంఖ్యలో సీట్లు కేటాయించాలని ఆయా రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా యాదవులు ఎన్నికలలో నిలబడినట్లయితే గెలిపించుకొనే సత్తా తమకు వుందని సభకు హాజరైన నాయకులు చెప్పారు. గర్జనకు విచ్చేసిన తెలుగు యువత అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ అవకాశాలు రావడం లేదని ఇతర కులాలను నిందించడం మంచిది కాదని, యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా తగిన తోడ్పాటునందించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. తాను జడ్పీటిసి ఎన్నికలలో పోటీచేసినప్పుడు యాదవులు పార్టీలకతీతంగా తనకు ఎంత మాత్రం తోడ్పాటునందించారో గుర్తుకు వచ్చినట్లుంది పాపం రవిచంద్రకు. అందుకే ఎదుటి కులాలను తిట్టడం మానుకోమని చేతనైతే సహాయం చేయమని యాదవ నేతలకు సుతిమెత్తగా చురకలు అంటించాడు. ఆర్థికంగా ఇతర కులాలకు ఏమాత్రం తీసిపోరని తమ సత్తా చాటుతామని హరిబాబుయాదవ్ స్పష్టం చేశారు. బిసిలందరూ ఐక్యంగా రాజ్యాధికారం కోసం కృషిచేయాలని ప్రజారాజ్యం పార్టీ నాయకులు వంకి పెంచలయ్య పిలుపునిచ్చారు. యాదవ మహాసభ నాయకులు పూర్ణచంద్ర

**సభలోనే బయటపడిన లొసుగులు**

తొరవ 14వ పేజీలో



# మూరపూలు కానలేని రోజులివి?

చెట్టు లెక్కగలవా ఓ నరహరి... పుట్టలెక్కగలవా అని ఓ సినిమాలో ప్రియుడ్ని, ప్రేయసి ఆటలాడిస్తుంది. ప్రియుడు మాత్రం ప్రేయసి అడిగినవన్నీ చేస్తానంటాడు. అవి పాత రోజులు. ఈ ఆధునిక రోజుల్లో ఇళ్లలోని శ్రీమతులు,

**బంతి చేమంతులతో ఇంపులు సరిపెట్టుకోక తప్పదేమో!**

ఆడపిల్లలకు సాయంత్రం పూట మూరపూలు కూడా పురుషులు కొని తీసుకపోలేని కరువు రోజులు దాపురించాయి. సీజన్, అసీజన్ అనే తేడా లేకుండా అన్ని పూలు నెల్లూరు మార్కెట్‌లో దొరుకుతున్నా ధరలు మాత్రం అదిరిపోతున్నాయి. ఇంతలు అమితంగా ఇష్టపడే మల్లెపూలు మూర పదిరూపాయలు. సెంటుజాజులు 12, ఎరజాజులు 15 రూపాయలమ్ముతున్నారు. కనకాంబరాలైతే మూర 25 రూపాయలై పోయాయి. కదంబం కూడా 15 రూపాయలమ్ముతున్నారు. ప్రతిరోజూ పూజ, పునస్కారాలు చేసుకొనేవాళ్లు బంతి, చామంతులతో భగవతార్చన పూర్తి చేయక తప్పదం లేదు. నవలాకుల తోటలో గులాబీపూలు పూస్తున్నా రోజా మాల ఆత్మకూరు బస్టాండ్ పూల మార్కెట్‌లో 300 రూపాయలు నిలబెట్టి

తొరవ 14వ పేజీలో



# క్షయాస్పత్రికి నిర్లక్ష్యపు రోగం!

మూడు జిల్లాలలోని క్షయ రోగులకు స్వాంతన చేకూర్చడం కోసం వదాన్యులు ఎంతో కష్టపడి 50 ఏళ్ల క్రితం కట్టించిన నెల్లూరు క్షయాసుపత్రికి నిర్లక్ష్యపు రోగం పట్టుకొంది. ఈ ఆసుపత్రిలో చేరితే తమ జబ్బు నయమవుతుందని గంపెడాశతో చేరే క్షయ రోగులకు వారి కుటుంబ సభ్యులకు అంతిమంగా ఈ ఆసుపత్రి పుట్టెడు దుఃఖాన్ని మిగుల్చుతుంది. ఇక్కడ పనిచేసే డాక్టర్లకు రోగులను చూసే ఓపిక లేదు. రోగుల మంచి చెడ్డలు చూసే క్రమం నుంచి పారామెడికల్ సిబ్బంది దూరం జరిగారు. ఆసుపత్రికి ఉదయం తొమ్మిది గంటలకు రావాల్సిన వైద్యులు 10.30 గంటలకు వస్తారు. 12 గంటలకే ఉడాయిస్తున్నారు. ఈ ఆసుపత్రిలో పేరుకే ఒక సూపరింటెండెంట్, నలుగురు డాక్టర్లు, 40 మంది నర్సులు,

**డాక్టర్లు నామ్‌కే వాస్తేగా వస్తారు... కాని వైద్యం చేయరు**

ఇతర పారామెడికల్ సిబ్బంది పనిచేస్తున్నారు. హాస్పిటల్‌లో గళ్ల పరీక్షా కేంద్రం, ఎక్స్‌రే ప్లాంటు వుంది. ఎక్స్‌రే ప్లాంటు రెండేళ్ల నుంచి మరమ్మత్తులకు గురై వుంది. ఇన్‌పేషెంట్లు వుండే వార్డుల్లో వర్షానికి జల్లు కొడుతుంది. అయినా పట్టలు కూడా కట్టి లేవు. చీకటి పడితే వార్డుల్లోనికి నర్సులు, డాక్టర్లు రారు. ఆసుపత్రిలో ఏవుగా చెట్లు పెరగడంతో పాముల బెడద వుంది. ఆసుపత్రిలో రోగులకు బలవర్ధక ఆహారం పెట్టకపోవడంతో సాయంత్రం పూట కొందరు రోగులు పాదలకూరురోడ్డులో నిలబడి యాచన చేస్తుంటారు. క్షయాసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది తమ డ్యూటీ తాము సక్రమంగా చేస్తే సగం మందికి వ్యాధి నయమై ఇళ్లకు వెళ్లిపోతారు. కానీ ఆ తీరున పనిచేసే వారు కరువయ్యి క్షయాసుపత్రి వుండీవుండనట్లుగా వుంది.

# ఈ రిజిస్ట్రార్ సామాన్యుడు కాడు

గూడూరులో అవినీతి నిరోధక శాఖ వుచ్చులో పడిన రిజిస్ట్రార్ శ్రీనివాస్ అవినీతి చిట్టా త్రవ్వే కొద్దీ బయట పడుతుంది. ఈ అధికారి లంచాలు తీసుకొని చేయించిన అక్రమ రిజిస్ట్రేషన్ల మూలంగా ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లింది. ప్రభుత్వ భూములు, వక్ఫ్ భూములను ఈ అధికారి ముడుపులు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసి పారేశాడు. మాగుంట లే అవుట్, అరవిందనగర్, రమేష్‌రెడ్డినగర్ ప్రాంతాల్లోని వక్ఫ్ భూములను ఆక్రమణదారుల వద్ద

**ప్రభుత్వ, వక్ఫ్ ఆస్తులు రిజిస్టర్ చేసిపారేశాడు**

పెద్ద మొత్తంలో మామూళ్లు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసేశాడు. ఈ విధంగా చేయడం నేరం. ఇటీవల అమ్మకాలు జరిగిన ట్రంకురోడ్డులోని రెండు థియేటర్లు, మురికివాడల్లో వున్నట్లు రిజిస్ట్రేషన్ చేశాడీ ప్రబుద్ధుడు. గూడూరు డివిజన్‌లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఈవిధంగా రిజిస్ట్రేషన్ కావడం ఎసిబి అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారాల పరిశీలనకు 24వ తేదీ ఎసిబి డైరెక్టర్ చారుసిన్హా నెల్లూరు వచ్చారు. రిజిస్ట్రార్ శ్రీనివాసరావుకు పెద్ద పెద్ద నేతలు అండగా వున్నారు. ఈ కేసును తారుమారు చేయను వీరంతా హైదరాబాద్ స్థాయి ప్రయత్నాల్లో మునిగి తేలుతున్నారు.

# టోల్ ఫుల్... భద్రత నిల్!

**ఎన్‌హెచ్-5పై సూచిక బోర్డులు లేక ప్రమాదాలు**



నెల్లూరు - చింతారెడ్డిపాళెం రోడ్డు క్రాసింగ్ వద్ద ఎటువంటి సూచిక బోర్డు లేకపోవడం చూడొచ్చు.

నెల్లూరు నగరాన్ని ఆనుకొని వెళ్లే నాలుగు లైన్ల ఐదవ నెంబర్ జాతీయ రహదారిపై టోల్ ఫీజుల వసూళ్లపై దృష్టిపెట్టిన రోడ్డు నిర్మాణ కాంట్రాక్ట్ కంపెనీలు భద్రతా సూచికలను మర్చిపోయారు. దీని మూలంగా డివైడర్లు వున్న ఈ రోడ్డుపైనే ఈ యేడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో వందల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రకాశం జిల్లా సరిహద్దులోని తెట్టు నుంచి తమిళనాడులోని రామాపురం వరకు 185 కిలోమీటర్ల పాటు జిల్లాలో సాగిపోయే ఈ రోడ్డును ప్రైవేట్ యాజమాన్యాలు నిర్మించాయి. దీనికిగాను కావలి, దామవరం, వెంకటాచలం, సూళ్లూరుపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టోల్‌ప్లాజాల ద్వారా భారీ మొత్తంలో టోల్‌ఫీజు వసూలు చేస్తారు. కానీ రోడ్డుపై పెట్టాల్సిన ప్రమాద సూచికలను పెట్టే విషయాన్ని మర్చిపోయారు. దీనివల్ల కావలి నుంచి తడ వరకు ఏదో ఒక చోట ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. నెల్లూరు నగరంలో నుంచి కొండాయపాళెం మీదుగా వాహనాలు జాతీయ రహదారి ఎక్కుతాయి. మరికొన్ని వాహనాలు చిల్డ్రన్స్ పార్కు చింతారెడ్డిపాళెం వెళ్లే రోడ్డు మీదుగా జాతీయ రహదారి ఎక్కుతాయి. కానీ ఎక్కడా క్రాసింగ్ సూచికలు, ఇది నెల్లూరు నగరంలోకి వెళ్లే మార్గమని సూచించే బోర్డులేవీ లేవు. దీనిమూలంగా గొలగమూడి, కొండాయపాళెం క్రాసింగ్ వద్ద ఈ యేడాది జరి

తొరవ 14వ పేజీలో

# బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మేకాలు!



నెల్లూరీయులకు సినిమాలంటే ఇష్టం. అందులోనూ విడుదలైన సినిమాలను ఆ వారంలోనే చూడడం అలవాటు. ఈ బలహీనత బ్లాక్ టిక్కెట్ల అమ్మకందారులకు ఆయాచిత వరమవుతుంది. టిక్కెట్లను వీరు పెద్ద సంఖ్యలో ఏవిధంగా సంపాదిస్తున్నారో ఏమో

## ఎవరు అమ్మిస్తున్నారు?

తెలియదు. కానీ నగరంలోని అన్ని హాళ్ల వద్ద బ్లాక్ టిక్కెట్ల అమ్మకాలు జరుగుతూనే వున్నాయి. 40 రూపాయల టిక్కెట్‌ను డిమాండ్ బట్టి 100 నుంచి 200 రూపాయల వరకు అమ్ముతున్నారు. కచ్చితమైన సమయానికి థియేటర్ల దగ్గరకు కుటుంబసభ్యులతో వెళ్లిన వారికి బుకింగ్‌లో టిక్కెట్లు లేక నిరాశగా వెనుతిరగాల్సి వస్తుంది.

మంచి టాక్ వచ్చిన సినిమాలకు రెండు, మూడు వారాల పాటు బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముతూనే వుంటారు. శని, ఆదివారాల్లో సెకండ్ షోలకు ఈ బ్లాక్ టిక్కెట్ల సందడి ఎక్కువగా వుంది. సినిమా థియేటర్ల యాజమాన్యాలు బ్లాక్ టిక్కెట్లతోపాటు హాళ్లలో మరుగుదొడ్లు శుభ్రంగా వుంచను ప్రయత్నించడం లేదు. హాళ్లలోని క్యాంటిన్లలో రెండు రూపాయలు విలువచేయని మొక్కజొన్న సుండల్ 20 రూపాయలుగా అమ్ముతున్నారు. ఏ కూల్‌డ్రింక్

తొరవ 14వ పేజీలో



వైద్య సౌకర్యం సరిగా అందకపోవడం వల్ల చిన్నపిల్లల ఆస్పత్రిలో అంతంతమాత్రంగానే వున్న రోగులు.

# వసివాడుతున్న పసిప్రాణాలు!

నెల్లూరు రేబాలవారి వీధిలోని చిన్నపిల్లల ఆసుపత్రి అంటే ఒకప్పుడు ఎంతో పేరు. జిల్లావ్యాప్తంగా ఆరోగ్యం బాగాలేని పిల్లలను తల్లులు ఈ ఆస్పత్రికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం పొంది తిరిగి తీసుకవెళ్లేవారు. అటువంటి ఆస్పత్రిలో ఈ యేడాది యమభటులు తిష్టవేసినట్లుంది. గడచిన 11 నెలల్లో ఈ ఆసుపత్రిలో చికిత్స పొందను చేరిన పసిపిల్లల్లో 104 మంది చనిపోయి అత్యధిక మరణాల రికార్డుతో అపప్రధ మూటగట్టుకొంది. ఈ ధర్మాసుపత్రిని నమ్ముకొన్న ఎందరో తల్లులకు చివరకు కడుపుకోతే మిగిలింది. దీనికి ముమ్మాటికీ బాధ్యత వైద్య, ఆరోగ్య శాఖనే వహించక తప్పదు. చిన్నపిల్లల ఆసుపత్రిలో అవసరమైనంత మంది డాక్టర్లు, సిబ్బంది లేరు. వీటికి తోడు

**రేబాలవారి చిన్నపిల్లల ఆస్పత్రిలో ఈ యేడాది 104 మరణాల నమోదు**

చికిత్స పొందను వచ్చే చిన్న పిల్లల ప్రాణాలు రక్షించే మందులు లేవు. ఈ ఆసుపత్రికి ప్రతినిత్యం అవుట్ పేషెంట్లుగా 200 మందికి పైగా పిల్లలొస్తున్నారు. నెలలు తక్కువగా పుట్టిన బిడ్డలను సంరక్షించే ఇంక్యుబేటర్ ఈ ఆసుపత్రిలో లేదు. దీంతో ఇటువంటి పిల్లలను తీసుకురాగానే పొగతోటలోని ప్రైవేట్ చిన్నపిల్లల ఆసుపత్రులకు ఇక్కడి డాక్టర్లు పంపుతున్నారు. పుట్టిన వెంటనే కొందరు పిల్లలు ఊపిరి తీసుకోను ఇబ్బంది పడుతుంటారు. ఇటువంటి వారికి చికిత్స చేయను పల్స్ ఆక్సీమీటర్లు అవసరం. ప్రాణాంతక పరిస్థితుల్లో వున్న పిల్లలవైద్యానికి వెంటిలేటర్లు అవసరం. అవేవీ ఆస్పత్రిలో లేవు. నామ్‌కే వాస్తేగా ఇస్తున్న మందులు వ్యాధి

తొరవ 14వ పేజీలో


## ఉత్తరక్రియలు

మా ఇంటి దైవం, మా అభివృద్ధికి మార్గదర్శకులు
మా తండ్రిగారైన

**మన్నెమాల రామిరెడ్డి గారు**

తే. 18-11-08ది, మంగళవారం స్వర్గస్థులైనారు.

*వారి పవిత్రాత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ....*

**ఉత్తరక్రియలు:**

తే.04-12-08ది, గురువారం, ఫ్లాట్ నెం.55, విన్సర్ వ్యాలీ,
హుస్సేన్‌షావలి దర్గా, గోల్కొండ, హైద్రాబాద్‌లోని
మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.



కీ॥శే॥ మన్నెమాల రామిరెడ్డి గారు

జననం: 30.04.1934 మరణం: 18.11.2008

భార్య: రజని

కుమారులు - కోడళ్ళు
మన్నెమాల విజయభాస్కర్‌రెడ్డి - ప్రవీణ
సెల్: 98490 07690
మన్నెమాల శ్రీనివాసులురెడ్డి - రాధిక
సెల్: 98480 14688

కుమార్తె - అల్లుడు
ప్రసూన - మారంరెడ్డి రమేష్‌రెడ్డి

మనుమళ్ళు - మనుమరాలు
సంతోష్, అక్షయ్, సుబయ్, రాకేష్, సతీష్, శరణ్య

# వారఫలాలు

తేది 29-11-2008 నుంచి 5-12-2008 వరకు వృశ్చికంలో రవి, శుక్ర, బుధులు; ధనుర్మకరాల్లో శుక్రుడు; ధనస్సులో గురువు; సింహంలో శని; మకరంలో రాహువు; కర్కాటకంలో కేతువు; వృశ్చిక, ధనుస్సు కర్కాటక, కుంభాల్లో చంద్రుడు సంచరిస్తారు.

## పంచాంగం

29, 4వ తేదీల్లో తులలగ్నంలో తె.4.00. గం.ల నుండి 5.30.గం.ల వరకు
30, 4వ తేదీల్లో ధనుర్లగ్నంలో ఉ.8.00 గం.ల నుండి 10.00.గం.ల వరకు
30, 1వ తేదులు మిధునలగ్నంలో రా. 7.30.గం.ల. నుండి 9.00.గం.ల వరకు
4వ తేదీ కన్యలగ్నంలో రా.1.00.గం.ల నుండి 2.00.గం.ల వరకు
శుభముహూర్తాలున్నాయి.

### నవంబరు, డిసెంబరు తిధులు
### మార్గశిర శుద్ధ

| | | | |
|---|---|---|---|
| 29 | శని | విదియ | తె.3.25 గం.ల.వ |
| 30 | ఆది | తదియ | తె.6.07 గం.ల.వ |
| 1 | సోమ | చవితి | పూర్తిగా |
| 2 | మంగళ | చవితి | ఉ.8.47 గం.ల.వ |
| 3 | బుధ | పంచమి | ఉ.11.11 గం.ల.వ |
| 4 | గురు | షష్ఠి | మ.1.09 గం.ల.వ |
| 5 | శుక్ర | సప్తమి | మ.2.29 గం.ల.వ |

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



**మేషం**
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఇతరులకు సాయమందిస్తారు. ధనాదాయం బాగా వుంటుంది. నూతన వస్త్రాభరణాలు, ఆస్తి కొంటారు. కళత్ర సంబంధాలు చక్కబడతాయి. సంతానం ఆరోగ్య విషయంలో జాగ్రత్త. ప్రయాణాలు సుఖకరంగా ముగుస్తాయి. అనుకొన్నవి సాధిస్తారు. పెద్దల వల్ల శ్రమ వుండవచ్చు. వ్యాపారంలో చురుకుగా పాల్గొంటారు. రాజకీయులకు మంచి కాలం. మంది ప్రోత్సాహం అన్నివైపులా లభిస్తుంది. విద్యార్థులకు చదువు చక్కగా సాగుతుంది.



**వృషభం**
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

అడ్డుపడి ఆగిపోయిన పనులు సక్రమంగా, సజావుగా ఊపందుకొంటాయి. ఎదురుచూసిన డబ్బు చేతికందుతుంది. కుటుంబంలో సుఖశాంతులుంటాయి. కుటుంబ సభ్యుల నడుమ పరస్పర అవగాహన వుంటుంది. భార్యాభర్తల మధ్య సత్సంబంధాలుంటాయి. సోదరులు కలసి వస్తారు. ఇతరులతో చాలావరకు మాటలు తగ్గించండి. అవగాహన లోపం వల్ల ఇబ్బందులు రావచ్చు. దైవదర్శనాల్లో పాల్గొంటారు.



**మిథునం**
(మృగశీర్ష 3,4 పా., ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.)

నూతన ప్రయత్నాలకు పునాదులు వేస్తారు. కళత్ర సంబంధాలు చక్కగా వుంటాయి. మానసిక ఆందోళన తప్పదు. వృథా ఖర్చులు తప్పవు. పొదుపుకు ప్రయత్నం చేయండి. సంతానం కోరినవి చేస్తారు. దూరప్రయాణాలు సంతోషకరంగా ముగుస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు ఇనుమడిస్తాయి. ప్రభుత్వ సంబంధిత పనులు చక్కగా సాగుతాయి. వ్యాపారంలో నూతన పోకడలు ప్రవర్తిస్తారు. ఉద్యోగులకు వేతనోన్నతి అవకాశాలు.



**కర్కాటకం**
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా వుండాలి. భవిష్యత్ గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. సంతానానికి సంబంధించి ముఖ్యప్రయత్నాలు చేస్తారు, సంగీతాది కళల్లో మనసు పోనిస్తారు. సోదరులతో సత్సంబంధాలుంటాయి. ప్రభుత్వ విషయంలో జాగ్రత్త. ఉద్యోగులకు పనిభారం ఎక్కువ. వృత్తిపరులు, రాజకీయులు అనుకొన్నవి సాధిస్తారు. వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధిస్తారు. జ్ఞాపకశక్తి తగ్గే అవకాశాలున్నాయి.



**సింహం**
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

సోదరులు చక్కగా తోడువస్తారు. భార్యాభర్తల నడుమ అన్నోన్యత పెరుగుతుంది. కుటుంబంలో సుఖసంతోషాలు తాండవిస్తాయి. గృహ, వాహనాదుల కొనుగోలు సాఫీగా సాగుతుంది. ప్రభుత్వపరంగా ఆదాయ ప్రాప్తి. ప్రయాణాలు లభిస్తాయి. మాట పట్టింపులు వాగ్వాదాలు వద్దు. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి. సంతాన భవిష్యత్తుకు సంబంధించి పథకాలు వేస్తారు. వ్యాపారం ప్రోత్సాహకరంగా సాగుతుంది.




**కన్య**
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

చిరకాల మిత్రుల్ని కలుసుకొంటారు. ఆధ్యాత్మిక చింతన పెంచుకొంటారు. బంధుమిత్రులతో వుంటూ వచ్చిన చేదు సంబంధాలు తొలగుతాయి. కన్నెపిల్లలకు వివాహాదులు నిశ్చయమవుతాయి. రాజకీయులు చాలా తీవ్రంగా, చురుకుగా పాలుపంచుకొంటారు. నూతన గృహోపకరణాలు చేరుతాయి. చిరు ప్రమాదాలు, అవమానాలు ఎదురవవచ్చు. ధనాదాయానికి లోపం లేకపోయినా అప్పుల బాధ వుంటుంది.



**తుల**
(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఎదురుచూసిన రీతిలో ధనప్రాప్తి వుంటుంది. సోదరుల వల్ల మేలు, లాభాలుంటాయి. సంతానం మీకు తోడుగా వుంటారు. నూతన ఆభరణాలు కొంటారు. ఎన్నాళ్లగానో చేస్తున్న ప్రయత్నాలు ఫలవంతమవుతాయి. ప్రముఖుల తోడ్పాటు లభిస్తుంది. ప్రభుత్వ సంబంధిత పనులు పూర్తి అవుతాయి. కంటి జబ్బులకు వకాశం. వాహనాల రిపేర్లు చేయిస్తారు. ఇరుగు పొరుగు వారి శుభకార్యాల్లో పాలుపంచుకొంటారు. వ్యాపారులకు కష్టకాలం.



**వృశ్చికం**
(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

కుటుంబం సుఖశాంతులతో నిండి వుంటుంది. నూతన ఉద్యోగ ప్రాప్తి వుంటుంది. మందిగా మాట్లాడి పనులు సాధిస్తారు. పనులన్నీ సాఫీగా సాగుతాయి. సంతానానికి వివాహాదులు నిశ్చయమవుతాయి. గృహోపకరణాలు కొంటారు. మిత్రులతో కొంత మనశ్శాంతి కొరవడుతుంది. కొందరికి ఋతుబాధావకాశాలు. సోదరుల వల్ల మేలు. వారారంభంలో ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త. రాజకీయులకు, వృత్తిపరులకు మంచికాలం.



**ధనుస్సు**
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం)

కళత్ర సంబంధాలు చక్కగా వుంటాయి. ఎదురుచూసిన తావుల నుండి ధనాదాయం. అవసరానికి తగ్గట్టుగా పనులు నిర్వహిస్తారు. సంతానం భవిష్యత్తుకు పథకాలు ఏర్పరుస్తారు. కోపావేశాలు తగ్గించుకోవాలి. అధికారుల, ప్రభుత్వ మూలంగా ఆదాయం, మేలు కానవస్తుంది. దూరప్రయాణాలు ఆనందాన్నిస్తాయి. దూరమైన బంధువులు దగ్గరవుతారు. వ్యాపారులకు అలసట, శ్రమ మిగులుతుంది. రాజకీయులకు ఇబ్బంది కాలం.




**మకరం**
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

బంధువుల మూలంగా అవమానప్రాప్తి. వారారంభంలో అలసట, విసుగు ప్రాప్తి. మంచి మిత్రులు లభిస్తారు. కుటుంబ సభ్యులతో వాగ్వాదాలు, అశాంతి, వృథా ఖర్చులు తగ్గిస్తారు. ప్రయాణాలు సుఖంగా సాగుతాయి. ధనాదాయం బాగా వుంటుంది. ప్రముఖుల పరిచయం లాభదాయకమవుతుంది. వ్యాపారులకు బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు పైవారికి విశ్వాస పాత్రులవుతారు. ప్రతిపనిలో జాగ్రత్త, శ్రద్ధ అవసరం.



**కుంభం**
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

నిరుద్యోగులకు నూతనోద్యోగావకాశాలు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు. భవిష్యత్తుకు మంచి ప్రణాళికలు నిర్మిస్తారు. ధనాదాయం చక్కగా వుంటుంది. సోదరుల మూలంగా సహాయ సహకారాలు అందుతాయి. వారారంభంలో కొంత విసుగు, చికాకు వుండవచ్చు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. కన్నెపిల్లలకు ఉత్సాహకరమైన కాలం. వ్యాపారులకు రాజకీయుల, పనివాళ్లతోడ్పాటు బాగా వుంటుంది.



**మీనం**
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రతిపనిలో నిర్వహణాసామర్థ్యం ప్రకటితమవుతుంది. సోదరుల మూలంగా లాభప్రాప్తి. కుటుంబసభ్యుల అవసరాలు తీరుస్తారు. సంతానమూలంగా సుఖప్రాప్తి. దూరప్రయాణాలు లాభకరంగా ముగిసినా మనశ్శాంతి తక్కువగా వుంటుంది. వత్తిడి, అనవసరపు కోపావేశాలకు గురవుతారు. తండ్రి ఆరోగ్యం చింతకు గురి చేస్తుంది. రాజకీయులు పైవారిని విమర్శించకుండడం మంచిది. కొందరి నుండి మోసపోయే అవకాశాలున్నాయి.

# పాలాల్లో 'మస్తు' జలాన్ని వాస్తు గుర్తిస్తుంది!

**డి.సుబ్బరాయుడు కర్నూలు**

* పొలాల్లో చాలా బోర్లు ఫెయిల్ అవుతున్నాయి. వాస్తుశాస్త్రంలో 'నీటి' గుర్తింపు చేస్తారా?

ప్రాచీన వాస్తు శాస్త్రాల్లో 'జల నిధుల' గుర్తింపు విధానపు మూల సూత్రాలున్నాయి. భూమి కోణ దిశా లెక్కింపులు, వరుణస్థాన నిర్ధారణకు ఉపయుక్తమవుతాయి. అగస్తవాస్తు శాస్త్రం చాలా సూత్రాల్ని చెబుతున్నది.

**పి.అరుణాశారిరెడ్డి కడప**

* ఇంటి స్థలాల్లో బోరు పాయింట్లను ఎలా గుర్తిస్తారు?

మూలాధారిత, అర్ధవృంత చిత్రంలోని సరళ కోణరేఖల స్థానాల్లో ఇరువైపుల 'ఉచ్ఛస్థానాన్ని' బోరు పాయింటుకు గుర్తిస్తాము.

**పి.రత్నకుమారి నాయుడుపేట**

* ఫామ్‌హౌస్ ప్రాంతాల్లో ఒకటికంటే మించి బోర్లు వేసుకోవచ్చా?

అత్యంత అవసరమైతే తప్ప రెండవ బోరు పాయింట్ వేయరాదు. అలా వేయాలనుకుంటే మొదటి పాయింట్‌కు 20 అడుగులలోగా తూర్పు, ఉత్తర ఉచ్ఛ స్థానాల్లో మాత్రమే ద్వితీయబోరు వేయాలి.

**వి.తులసిరామయ్య గూడూరు**

* తూర్పు యింటికి ఈశాన్యంలో బావి వుంది. తగిన సూచనలివ్వండి.

మూడు దిక్కుల కంటే ఈశాన్యం పల్లంగా వుండాలి. బావికి ప్లాటుఫారం అనుమతించరు. భూమట్టానికి వరలు వేసి, పైన గ్రిల్ బిగించుకోవచ్చు. తెరవడానికి వీలుగా అర్ధవృంతం తయారు చేయించుకొంటే మంచిది.

**డి.వెంకటయ్య తడ**

* పొలంలో వేసిన బోర్లు ఫెయిల్యూర్ అయ్యాయి.

హైడ్రోజియాలజిస్టు చేత సర్వే చేయించుకోకుండా మీరు స్వతంత్రించి సమస్యలు కొని తెచ్చుకోరాదు. ఆ

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

తర్వాత వాస్తు శాస్త్రవేత్త సలహా తీసుకోవడం చేయాలి.

**వి.సుబ్బరామయ్య సీతారామపురం**

* రైసు మిల్లు బోరులో తగినంత నీరు లేదు. మీ సలహా చెప్పండి.

వాస్తు శాస్త్రవేత్తను సంప్రదించడం వల్ల మీకు జలం ఏ ప్రాంతంలో అధికంగా వుంటుందో తెలుస్తుంది. మీ ప్లాను ప్రకారం తూర్పు హద్దు నుంచి పశ్చిమ వాయువ్యంవైపు 6-5 అడుగుల్లో జలం సంవృద్ధిగా లభిస్తుంది.

**ఎ.పట్టాభిరామిరెడ్డి కలిగిరి**

* ఐస్ ఫ్యాక్టరీకి ఏ వైపు సంప్ నిర్మించుకోవాలి? గోడౌన్‌ను ఎటువైపు నిర్మించాలి?

ప్లాను ప్రకారం ఉత్తర ఈశాన్యం నుంచి వాయువ్య దిశగా పది అడుగులలోగా 'సంప్' నిర్మించుకోవచ్చు. గోడౌన్‌ను పశ్చిమ, దక్షిణాల కార్నర్‌లో గోడలకు తగులకుండా నిర్మించుకోండి.

**వి.విజయేంద్రరెడ్డి కావలి**

* మా మెట్టప్రాంతాల్లో నీటి గుర్తింపు చాలా కష్టంగా వుంది. పొలం ప్లాను పంపిస్తున్నాను.

వాస్తులో 'నీటిజలాలు' అన్వేషణకు 'అర్ధవృంత' సూత్రం అద్భుతంగా పనిచేస్తుంది. మీరు తూర్పు హద్దు నుంచి 4-8 అడుగుల మధ్య బోరు వేయండి. మంచి ఫలితాలు దక్కుతాయి.

**ఎన్.పెంచలయ్య రాపూరు**

* 12 ఎకరాల తోట ప్లాను పంపిస్తున్నాను. లోపాలు చెప్పండి?

పొడుగురాళ్లు చుట్టూ నాటి ఇనుప కంచె వేయండి. అయితే దక్షిణ, పశ్చిమాల్లో కంచె ప్రక్కన ఫారం కంపగానీ, అవిశ మొక్కలుగానీ పెంచండి. ఈ దిక్కులలో 'తెరిపి' వుండటం మంచిదికాదు.

**ఎమ్.రుస్తుంజీ చెన్నై**

* మా ఫ్యాక్టరీలో 'ఫైర్‌రూమ్' ఆగ్నేయంలో వీలుకాదు. అందువల్ల ప్లాను పంపిస్తున్నాను. తగిన సూచన లందజేయండి.

దక్షిణ ఆగ్నేయం నుంచి ఉత్తరం వైపు పది అడుగులలోగా 'ఫైర్ రూమ్' ఏర్పాటు చేసుకొని, దక్షిణంలో మధ్య స్థానంలో 19 అడుగులలో ప్రవేశ ద్వారాన్ని ఏర్పాటు చేసుకోండి.

**కవిత**

## "నా తెలుగు అమరం"

తీపి తీపి తెలుగు - తియ్యనైన తెలుగు
అమృతం నా మాతృభాష తెలుగు
అందమైన తెలుగు - చందనాల తెలుగు
జిగిబిగి జాలిల్లి వెలుగు నా తెలుగు

తెలుగు తల్లి ముఖారవిందాల వెలుగు
మొల్ల లేఖిని గుభాళించిన తెలుగు
తిక్కన్న తేనీయ భారతం పలుకు
శ్రీ శ్రీ మహాకవి గర్జింపు తెలుగు

పల్లెటూళ్ల సొబగు - కన్నెపిల్ల సొగసు
ముంగిళ్ల ముగ్గులు - వరిపంట రాశులు
మాటల ముత్యాలు - జానపద జావళులు
మిళితమై జలతారులద్దినది తెలుగు

నా భాష - నా తల్లి - నా జాతి ఖ్యాతి
అగ్రసింహాసన ఆసీనమవ్వాలి
ఆ సేతు హిమ నగము తెలుగు ప్రస్థానము
అహరహం సాగాలి - అమరమవ్వాలి -

**- జయంపు కృష్ణ,** హైదరాబాదు.

# 13వ డివిజన్‌లో నీటికి కటకట... దోమల మోత!

మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్‌లో పలు సమస్యలు ప్రజల్ని పట్టి పీడిస్తున్నాయి. కార్పొరేషన్ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా డివిజన్ ప్రజలు ఇబ్బందిపడక తప్పడం లేదు. మునిసిపాలిటీ నుంచి కార్పొరేషన్ స్థాయి హోదా పొందిన తర్వాత కూడా పాలకవర్గంలో కానీ, అధికారుల్లో కానీ ఎటువంటి మార్పులు కనిపించడం లేదు. ప్రజల నుంచి పన్నుల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేసుకొంటున్న అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి పనులు చేపట్ట



పేరుకపోయిన చెత్త.



పొంగిపొర్లుతున్న డ్రైనేజి.

డంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు.

13వ డివిజన్ కార్పొరేటర్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన లలితారామ్ గెలుపొందారు. కార్పొరేటర్‌గా ఎన్నికై మూడు సంవత్సరాలు పూర్తయినా కూడా ఆశించిన విధంగా డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంలో నిధులు కేటాయింపులో అన్యాయం జరుగుతుందన్నది కార్పొరేటర్ అభిప్రాయం.

ఈ డివిజన్‌లో ప్రస్తుతం త్రాగునీటి సమస్య, అధ్వాన్నపు రోడ్లు, డ్రైనేజి, వీధిలైట్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలు తిష్టవేసి వున్నాయి. ఈ డివిజన్ పరిధిలోకి ఒక్క బాలాజీనగర్‌లోని సగభాగం మాత్రమే వస్తుంది. ఆత్మకూరు బస్టాండ్ నుంచి జీమ్స్‌గార్డెన్ మీదుగా బాలాజీనగర్‌కు వెళ్లే మంచినీటి పైపులు దుస్థితిలో వున్నాయి. దీంతో నిత్యం లీకేజీ సమస్య ఏర్పడుతుంటుంది.

ముఖ్యంగా త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో బాలాజీనగర్ వీధుల్లో నడిచి వెళ్ళాలంటేనే భయంగా వుంటుందని స్థానికులు అంటున్నారు. డ్రైనేజి కాల్వలు కూడా అధ్వాన్నంగా తయారై దర్శనమిస్తున్నాయి. దీంతో దోమల మోత జాస్తిగా వుంది. బాలాజీ నగర్ అంటే దోమలనగర్‌గా ప్రత్యేక పేరు గడించింది. ఇక్కడి సమస్యల గురించి కార్పొరేషన్ అధికారులకు పలు మార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఈ క్రమంలో డివిజన్ ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలు దిగువనిస్తున్నాం.

## అభివృద్ధికి కృషిచేయాలి

13వ డివిజన్‌లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పించేందుకు కార్పొరేటర్, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు కృషి చేయాలి. ఈ డివిజన్ బాగా అభి



వృద్ధి చెందుతుంది. దీనికి తగినట్లు వసతులు లేకపోవడం వలన ఇక్కట్లు పడాల్సి వస్తుంది.

**వరలక్ష్మి**, స్థానికురాలు.

## రోడ్లు అధ్వాన్నం

13వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ ప్రాంతంలో ప్రస్తుతం వున్న రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి. అన్ని డివిజన్‌లలో సిమెంటురోడ్లు నిర్మిస్తుంటే మా డివిజన్‌లో మాత్రం ఒకటి, రెండి తప్పా అన్ని రోడ్లు గుంటలు మయంగా వున్నాయి. త్రాగేందుకు త్రాగునీటిని ప్రతిరోజు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలి.



**ప్రసాదరావు**, స్థానికుడు.

# ఎఎన్ఎం పోస్టుల భర్తీలోనూ చేతివాటం!

**ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలు, తాము కోరిన మొత్తాలిచ్చేవారికే పోస్టింగులు.**

జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఎక్కడ నాలుగు రూపాయలు ఆక్రమమార్గంలో వస్తాయో ఆ వైపుకు దృష్టిసారిస్తున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ఉనికికి ఇక్కడ విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వైఖరి తరచూ వివాదాస్పదమౌతూ వైద్యవృత్తికే కళంకం తీసుకొస్తున్నారు. లక్షలాది రూపాయలు సమర్పించుకొని ఈ శాఖలోకి ప్రవేశిస్తున్న వారు తిరిగి ఆ డబ్బును రాబట్టుకోవాలన్న ఆలోచన చేస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా పేద ప్రజలకు వైద్యం అందకుండా పోతుంది.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా వున్న ఎఎన్ఎం పోస్టుల భర్తీ కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఇటీవల ఇంటర్వ్యూలు జరిగాయి. మొత్తం 66 ఎఎన్ఎం పోస్టులకు 1220 మంది దరఖాస్తు చేసుకొన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అధికారులు 118 మందిని మాత్రమే ఇంటర్వ్యూకు పిలిచారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్ర శేఖర్‌రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరక్టర్ రాఘవరావు, పాంఫిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ సీతా మహాలక్ష్మి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు హాజరైన ప్రతి ఒక్కరూ వారి వారి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యునిచే సిఫార్సు లేఖను



కలెక్టరేట్‌లో జరిగిన ఎఎన్ఎం పోస్టుల ఇంటర్వ్యూలకు విచ్చేసిన అభ్యర్థినులు.

పట్టుకొచ్చారు. మరికొంతమంది మంత్రుల నుంచి కూడా ఎఎన్ఎం పోస్టు కోసం సిఫార్సు చేయించారు. ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి సిఫార్సు వున్న ప్పటికీ అధికారులు మాత్రం మామూళ్ల వాట విడువలేదు. ఎమ్మెల్యేలు, మంత్రుల అనుచరులూ భారీగానే మామూళ్లు వసూలు చేసినట్లు తెలిసింది. మెరిట్, వయస్సు ప్రాతిపదికన కాకుండా సిఫార్సు వున్న వారినే ఎఎన్ఎంలుగా ఎంపిక చేశారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం ఎఎన్ఎంల ఎంపిక కోసం జారీచేసిన మార్గదర్శకాలను అసలు పట్టించుకొన్న వారు లేరు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల రాజకీయ జోక్యం కారణంగా ఎఎన్ఎంల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించలేదన్న ఆరోపణ లున్నాయి. ఒక్కో ఎఎన్ఎం పోస్టుకు లక్ష నుంచి లక్షా యాభైవేల రూపాయల వరకు మామూళ్ల రూపంలో సమర్పించుకొన్నట్టు సమాచారం.

గతంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులుగా ఇక్కడ పనిచేసి బదలీపై వెళ్లినవారు పరిపాలనాపరంగా విఫలం చెందారు. వీరి హయాంలోనే వైద్య ఆరోగ్య శాఖలో అనేక అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగం జరిగాయి. ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సిబ్బందిలో మార్పు తీసుకురావడానికి సభలు, సమావేశాలు నిర్వహించి అన్నివిధాలుగా ప్రయత్నిస్తున్నారు. అయినా కూడా కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకు మార్పు కనిపించడం లేదు. కొత్తగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌రెడ్డి సైతం శాఖలో జరిగే అవినీతి, అక్రమాలను నివారించలేక పోతున్నారు. కొంతమంది రాజకీయ బ్రోకర్లు రంగప్రవేశం చేసి ఎఎన్ఎం పోస్టులను తమకు కావలసిన వారికి ఇప్పించుకొంటున్నారు. అధికార పార్టీకి చెందిన నేతల నుంచి ఫోన్‌కాల్ రావడం, దళారీలు సూచించిన వారిని ఎంపిక చేయడం వరకే అధికారులు పరిమితమైపోయారు. దళారుల రంగప్రవేశం వల్ల నిజమైన అర్హులకు తీరని అన్యాయం జరుగుతోంది. నిత్యం వైద్య ఆరోగ్యశాఖ అవినీతి కుంభకోణంలో కూరుక పోతుంది. ఈ శాఖను ప్రక్షాళన చేసేందుకు ఎవరు కూడా ప్రయత్నాలు చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎఎన్ఎం పోస్టుల భర్తీలో చోటుచేసుకొన్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

# బికినీలో జాతీయ ఉత్తమనటి



తెలుగులో పెళ్లైనకొత్తలో, తమిళంలో పరుత్తివీరన్ చిత్రాల్లో సాంప్రదాయబద్ధంగా కనిపించిన హీరోయిన్ ప్రియమణి జాతీయస్థాయిలో ఉత్తమ నటి అవార్డు కూడా అందుకొంది. సాంప్రదాయబద్ధంగా వెండితెరపై కనపడితే వేషాలు లేకుండా పోతాయని భావించిన ఈ సొగసరి ఇటీవల కొన్ని తమిళ చిత్రాల్లో అందాలు ఆరబోసింది. తెలుగులో నితిన్ సరసన ద్రోణ చిత్రంలో ప్రియమణి నటిస్తుంది. ఇందులో ఆమె బికినీలో దర్శనమిచ్చేందుకు అంగీకరించింది. ఈ సన్నివేశాలు ఇటీవల హైదరాబాద్‌లో చిత్రీకరించారు. అయితే ఆమె బికినీ ఫోటోలను ఇంకా ప్రచారానికి వాడలేదు. జాతీయ అవార్డు పొందిన ఏడాదే ప్రియమణి బికినీలో కనిపించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇది 'చిత్ర'పరిశ్రమకదా?

# తిండి తగ్గిస్తే... అందం!



తెలుగు సినిమాల్లో రాణించలేకపోయినా హిందీ తెరపై బాగానే కనిపిస్తున్న తెలుగమ్మాయి, గ్లామర్ హీరోయిన్ సమీరారెడ్డి ఇటీవల హైదరాబాద్ వచ్చింది. వన్నెతరగని అందాలకు కారణమేమిటంటే తిండి తగ్గించడం, సాయంత్రం పూట వ్యాయామమంటుంది. నిద్రలేవగానే వేడి నీటిలో నిమ్మరసం పిండుకొని తాగుతాను. ఆ తర్వాత బొప్పాయి ముక్కలు తింటాను. గంట తర్వాత ఉడకబెట్టిన గుడ్డు, పండ్ల ముక్కలు తింటాను. మధ్యాహ్నం మొలకెత్తిన గింజలు, రోటీ దానిలో పప్పు. సాయంత్రం కొన్ని డ్రైఫ్రూట్స్ తింటాను. ఏడు గంటల నుంచి తొమ్మిది వరకు వ్యాయామం. స్నానంచేసి ఆవిరి మీద ఉడికించిన కాయకూరలు తిని పడుకొంటానంటుంది ఈ సుందరి.

# ధైర్యస్తురాలిని!



జల్సా చిత్రంలో తెలుగు ప్రేక్షకులను అలరించిన పార్వతి మెల్టన్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మహేష్‌బాబు హీరోగా నటిస్తున్న చిత్రంలో మెయిన్ హీరోయిన్ అయ్యింది. ఈ చిత్రం షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడింది. నేను ధైర్యంగా వుంటాను. కష్టపడతాను. ప్రతిరోజు కొత్తవారిని కలుసుకోవాలని వుబలాట పడతాను. పెద్దలు చెప్పిన విషయాలు వింటాను. ఎక్కడ ఎలా ప్రవర్తించాలో నాకు తెలుసు. బాధ్యతతో ప్రవర్తిస్తాను. నా గూర్చి చెడుగా మాట్లాడిన వ్యక్తుల మీద నాకు ద్వేషం కలుగదు. వారితోనూ మామూలుగానే ప్రవర్తిస్తాను. ఒకవేళ సినిమాల్లోకి రాకపోయి వుంటే బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదువుకొని వుండేదాన్ని. తనకు ఆ రంగంపై మంచి ఆసక్తి వుందని పార్వతి మెల్టన్ చెప్పుకొచ్చింది.

# భూమిక మాయాబజార్



ఖుషీ, ఒక్కడు, సింహాద్రి, వాసు, మిస్సమ్మ, అనసూయ, జైచిరంజీవ చిత్రాలు హీరోయిన్‌గా భూమికకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. ఆమె ముంబాయి నుంచి వచ్చినా హైదరాబాద్‌లోనే సెటిలయ్యింది. భూమిక హిందీలో కవిత్వం కూడా రాస్తుంది. భూమిక తెలుగు పరిశ్రమలో సంపాదించిన డబ్బును ఇక్కడే ఖర్చు పెట్టను ప్రణాళిక రచించింది. ఆమె మాయాబజార్ పేరుతో సినిమా పత్రికతోపాటు వెబ్‌సైట్‌ను ప్రారంభించబోతుంది. వచ్చే ఏడాది సినిమా నిర్మాణ రంగంలోనూ అడుగు పెట్టనుంది. ఇపుడు మార్కెట్‌లో వున్న సినిమా వారపత్రికలు భజన చేయడానికి, వెబ్‌సైట్లు గాసిప్‌లకు పరిమితమవుతున్నాయి. ఈ తరుణంలో భూమిక తెస్తున్న మాయాబజార్‌పై సినీ పరిశ్రమ మొత్తం దృష్టి సారించి వుంది.

# సంతోషంగా వున్నా!



ఈయేడాది తనకు ఎంతో సంతోషాన్ని మిగిల్చిందంటుంది బొమ్మరిల్లు ఫేం హీరోయిన్ జెనీలియా. ఈ విషయాన్ని వివరిస్తూ తెలుగులో నేను నటించిన రెడీ, తమిళంలో సంతోష్ సుబ్రమణియం, కన్నడంలో సత్య ఇన్ లవ్, హిందీలో జానేతునజాన చిత్రాలు విజయవంతమయ్యాయి. ఓ హీరోయిన్‌కు ఇంతకంటే ఏంకావాలి? ఇంకో విషయం వుంది. బొమ్మరిల్లు చిత్రాన్ని ఏ భాషలో తీసినా హాసిని పాత్ర నాకే దక్కడం. తమిళంలో నేనే నటించాను. హిందీలో ఇట్స్ మై లైఫ్ పేరుతో రీమేక్ చేస్తున్నారు. నటిగా ఈ పాత్ర తన మీద ఎంతో ప్రభావం చూపిందంటుందీ జెనీలియా.




# వినాయకుడు పరవాలేదు!

బుద్ధిమాంద్యం, అవయవలోపం, ఏదో ఒక రుగ్మతతో బాధపడే హీరో, హీరోయిన్ల మధ్య పుట్టే ప్రేమ ఇతివృత్తంగా తెలుగు తెరపై ఎన్నో చిత్రాలు తయారయ్యాయి. హీరో మరీ లావుగా వుండే కొబ్బరి బొండాం వంటి చిత్రం చూసాం. ఈ తరహా చిత్రమే ప్రేమ్ మూవీస్ పతాకంపై అడవి సాయికిరణ్ కథ, మాటలు, స్క్రీన్‌ప్లేతో పాటు దర్శకత్వ బాధ్యతలు నెరిపిన వినాయకుడు. ఈ సినిమా పేరు వినగానే హీరో లావుగా వుంటాడని అట్టే అర్థం చేసుకోవచ్చు. దీనికి తగినట్లుగానే లావుగా వుండే నటుడు కృష్ణుడుని హీరోగా ఎంచుకొన్నారు. హీరోయిన్‌గా హ్యాపీడేస్‌లో రింగుల వెంట్రుకలతో అందరినీ అలరించిన సోనియాను పెట్టారు. వీరి ప్రేమకథ పుట్టేది, పెరిగేది, ఫలించేది అంతా మెట్రో సిటీ హైదరాబాద్‌లోనే, అందువల్ల ఈ సినిమాలో పలు సన్నివేశాల్లో పబ్బులు, రెస్టార్స్, హోటళ్లు, షాపింగ్ మాల్స్, ఐమాక్స్‌లలో చోటుచేసుకొంటున్న కల్చర్‌ను దర్శకుడు చూపాడు. దీనిలో భాగంగా వచ్చిగా సాయికిరణ్ వ్రాసిన డైలాగులను సెన్సార్ కట్‌చేసి పారేసింది. దీనివల్ల తెరపై పలు సన్నివేశాల్లో పాత్రలు ఏదో మాట్లాడుతుంటాయి; డైలాగులు వినపడవు. ఫీల్ మిస్సైన ప్రేక్షకులు కేకలు పెట్టడం సినిమా హాళ్లలో వినపడుతుంది. ఈ చిత్రంలో పెళ్లికి ముందు సెక్స్ తప్పుకాదు అన్న అంశం ఆధారంగా దర్శకుడు నడిపిన హద్దుమీరిన డైలాగుల ట్రాక్‌ను సెన్సార్ ఎందువల్ల తీయలేదో అర్థంకాదు. విసుగనిపించని స్క్రీన్‌ప్లేకు మాటల మాయ, హీరోయిన్ ముద్దు మురిపాలు, హీరో అమాయకత్వాన్ని సొబగులుగా అద్ది దర్శకుడు ఈ చిత్రాన్ని లాగించేశాడు. రింగుల జుట్టు, ఆకట్టుకొనే చూపులు, మాడరన్ డ్రస్సులు, చలాకీ నటనతో హీరోయిన్ సోనియా కాలేజి యువతను బాగా అలరిస్తుంది. లావుగా వున్నా ఉత్తమమైన సంస్కారం, ప్రేమ మయ హృదయునిగా కృష్ణుని మాయ సినిమాలోని మిగతా లోపాలను కప్పిపెట్టేస్తున్నాయి. హైదరాబాద్ ఆటోవాళ్ల మీటర్‌పై ఛార్జి, పోలీసులు చలనాలతో చేసే దోపిడీలపై సెటైర్ బాగుంది. ఫోటోలో కన్నా అందంగా వున్నావ్, ఏంజల్స్ మేకప్ వేసుకోరు,

**అల్లూరు రహీం**

ఏది తప్పు... ఏది తప్పుకాదు, కోపం వస్తేనే మనసులోనివి బయటకు వస్తాయనే డైలాగులు ఆలోచింపజేస్తాయి. హీరోయిన్ కనపడినప్పుడు బ్యాక్‌డ్రాప్‌లో వినబడే చౌదనీకా చాంద్‌హో పాట, హీరో లావుగా వున్నాడని హీరోయిన్ తిట్టినప్పుడు అతను ఏడ్వడం, తన ప్రేమను అంగీకరించమని హీరోయిన్, హీరో ముందు మోకరిల్లే సన్నివేశాలు ఆకట్టుకొంటాయి. చిత్రకథలోనికి వెళ్తే రాజోలు నుంచి హైదరాబాద్ వచ్చి రిలయన్స్ కంపెనీలో వుద్యోగంలో చేరుతాడు కార్తీక్(కృష్ణుడు). ఈ కంపెనీలోనే పనిచేస్తుండే కల్పన(సోనియా) చురుకైన యువతి. కార్తీక్ లావుగా వుండడం, అమాయకత్వానికి తోడు వృత్తి నిబద్ధత వల్ల కంపెనీలో అనతి కాలంలోనే అందరి అభిమానం పొందుతాడు. హైదరాబాద్ రాబోయే ముందు చాటింగ్‌లో మాధవి అనే అమ్మాయిని అభిమానిస్తాడు కార్తీక్. కానీ ఆ అమ్మాయి కార్తీక్ శరీరాకృతిని చూసి తెలివిగా తప్పించుకొంటుంది. కల్పనను ఆమె తల్లిదండ్రులు రాజీవ్‌ను పెళ్లిచేసుకోమంటారు. ఓ రోజు కల్పన, రాజీవ్ రాత్రివేళ పార్కులో వుండగా పోలీసులు వస్తారు. కల్పనను బ్రోతల్ అంటూ సిఐ(పృధ్వీరాజ్) నిందిస్తాడు. దీన్ని ఖండించకపోగా అతనికి రాజీవ్ వెయ్యి రూపాయలు లంచమివ్వడాన్ని కల్పన తట్టుకోలేక పోతుంది. వ్యక్తిత్వ హననానికి పరోక్షంగా తోడ్పడ్డ రాజీవ్‌కు కటీఫ్ చెబుతుంది. దీని తర్వాత కార్తీక్ వ్యక్తిత్వంపై దృష్టిపెట్టిన కల్పనకు అతను బాగా నచ్చుతాడు. కల్పన రూమ్‌మేట్ శాంది(పూనమ్‌కౌర్) తనతో స్నేహమంటూ విపరీతంగా ఖర్చు పెట్టించి ముద్దివ్వను నిరాకరించినందుకు అల్తాఫ్(సూర్యతేజ) వారి ఫ్లాట్ దగ్గర తాగి అల్లరి చేస్తాడు. ఈ గొడవలో అబ్బాయిల, అమ్మాయిల మనస్తత్వంపై కార్తీక్, కల్పన కూడా రెట్టించుకొంటారు. కల్పన కార్తీక్‌ను సుమో, బండోడా, పంది అని నిందిస్తుంది. దీంతో బాధపడ్డ కార్తీక్ తన అక్క(సత్యకృష్ణన్) వద్ద ఏడుస్తాడు. బరువు తగ్గను ఎక్కువగా వ్యాయామాలు చేసి ఆస్పత్రి పాలవుతాడు. కల్పన తను చేసిన తప్పు తెలుసుకుంటుంది. తమ బాస్ బర్త్‌డే పార్టీలో అందరి ముందు మోకాళ్లపై మోకరిల్లి కార్తీక్‌కు సారీతోపాటు ఐలవ్‌యు చెప్పడంతో చిత్రం ముగుస్తుంది.

వినాయకుడు చిత్రంలో వనమాలి, అవినాష్ కలసి వ్రాసిన పాటల్లో ఒక్క పాట, వాటికి శ్యామ్ ప్రసన్ సంగీతం ఏడ్చినట్లున్నాయి. కాలేజి అమ్మాయిలు, అబ్బాయిలు, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేసే యూత్‌కు వినాయకుడు నచ్చుతాడు. కుటుంబ సమేతంగా వెళ్తే చెవులు మూసుకొని కూర్చోవలసిందే.



# ఎస్వీయూ వైస్‌ఛాన్సలర్‌గా నాగినేని ప్రభాకర్‌రావు!

**దేశవిదేశాలలో ఎంతో పేరుగాంచిన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నెల్లూరు సరిహద్దుకి చెందిన నాగినేని ప్రభాకర్‌రావు నియమితులయ్యారు.**



సింహపురి సీమలో విరిసిన ఓ విద్యాకుసుమం ప్రతిష్టాత్మకమైన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టింది. వెనుకబడిన తరగతులకు చెందిన మేదరకులంలో జన్మించినా అకుంఠిత దీక్షతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న తపనతో కష్టపడి చదువుకొన్న నెల్లూరు రామలింగాపురానికి చెందిన వ్యక్తే ఎస్వీయూ వైస్‌ఛాన్సలర్‌గా నియమితుడైన నాగినేని ప్రభాకర్‌రావు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని గట్టిగా నమ్మిన ఆయన విసిగా ఉన్నత స్థానంలో కూర్చొన్న సందర్భంగా 'జమీన్‌రైతు' విలేకరితో తన బాల్యస్మృతులను, కుటుంబ నేపథ్యాన్ని, యూనివర్శిటీ అభివృద్ధికి చేయబోతున్న కృషిని వివరించారు.

## మధ్యతరగతి కుటుంబీకుడ్ని!

మాది సాధారణ మధ్యతరగతి కుటుంబం. రామలింగాపురంలో మా కుటుంబం వుండేది. నాన్న రామానుజం సైన్యంలో పనిచేసేవారు, తల్లి రోశమ్మ గృహిణి. నా భార్య శకుంతలదీ నెల్లూరే. నాకు మంజుల, శ్రీనివాసరావు అనే ఇద్దరు పిల్లలు. నా విద్యాభ్యాసమంతా నెల్లూరులోనే గడిచింది. ప్రాథమికవిద్య రామలింగాపురం స్కూలు, సిఎఎం పాఠశాలలో చదివాను. సెవెన్త్ ఫారమ్ విఆర్ హైస్కూలు, బిఎస్సీ డిగ్రీని 1967-70లో విఆర్ కళాశాలలో పూర్తి చేశాను. 70-72 సంవత్సరంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్, అల్ట్రాసానిక్‌లో పిహెచ్‌డి చేశాను. 1976లో యూనివర్శిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకునిగా జీవితం ప్రారంభమైంది. అదే వృత్తిలో కొనసాగుతూ 1980లో కెనడా వెళ్ళి స్కాచ్‌వాన్ యూనివర్శిటీలో రెండు సంవత్సరాలపాటు పాఠ్యాంశాలను బోధించాను. కెనడా నుంచి తిరిగి వచ్చిన తర్వాత కావలిలో గల శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ అనుబంధ పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 21 సంవత్సరాలపాటు పని చేయడం జరిగింది.

2005లో శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీలో రెక్టార్‌గా, రిజిస్ట్రార్‌గా, ఫిజిక్స్ డిపార్టుమెంట్‌లోనూ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పలు పదవులు చేపట్టాను. వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టే వరకు ప్రిన్సిపాల్‌గా కొనసాగాను. ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతులు గల శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీకి ఉపకులపతిగా నియమింపబడడం జీవితంలో మరచిపోలేని క్షణాలు. మాటల్లో చెప్పలేనంత ఆనందం కల్గింది.

## యూనివర్శిటీ ప్రమాణాలు పెంచుతా!

యూనివర్శిటీ స్థాయిలో విద్యాప్రమాణాలు పెంచేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను. కీలకమైన అంశాలలో ఎక్కువమంది పరిశోధనలు చేసేందుకు అవసరమైన వసతులు, వాతావరణం, బోధన తదితర అంశాలపై దృష్టి సారించడం, చక్కని ప్రాజెక్టులు వచ్చేందుకు తగిన ప్రోత్సాహం అందజేయడం ప్రధానమైనవి. దేశ విదేశాలలోని ప్రతిష్టాత్మక విద్యాలయాలతో సంబంధాలు పెట్టుకొని ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నాం. ఉపాధి అవకాశాలను దృష్టిలో వుంచుకొని జాబ్ ఓరియంటెడ్ కోర్సులతోపాటు క్రొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు సమాలోచనలు చేస్తున్నాం.

యూనివర్శిటీ పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో మెరుగైన విద్యను పిల్లలకు అందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడంతోపాటు ప్రైవేట్ కళాశాలలపై వచ్చే ఫిర్యాదులపైనా విచారణ జరిపించడంలో వెనుకాడే ప్రసక్తే లేదు. యూనివర్శిటీ నియమనిబంధనలకు అనుగుణంగానే ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యవహరించాలి. నిబంధనలు పాటించకపోతే చర్య తప్పదు.

## సింహపురి విశ్వవిద్యాలయం ఆనందకరం!

నెల్లూరులోనూ క్రొత్తగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఏర్పడడం సంతోషం. దీనివలన జిల్లావాసులకు మెరుగైన ఉన్నతవిద్య అందుబాటులోకి రానుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నా వైపు నుంచి ఈ యూనివర్శిటీ అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ సిద్ధంగా వుంటాను. పుట్టి పెరిగిన నెల్లూరులో యూనివర్శిటీ ఏర్పడడం దానికి నా సన్నిహితుడు విశ్వేశ్వరరావు వైస్ ఛాన్సలర్‌గా రావడం ఆనందం కల్గిస్తున్నది. ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని, అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకొని అనుకొన్న లక్ష్యాలను చేరుకోవాలి.



# పరోపకారులు ఈ కుటుంబీకులు!

**కోవూరు గ్రామంలో సామాన్య కుటుంబీకుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి రక్తదాత, నేత్రదాన ఉద్యమకారుడు. ఆ స్ఫూర్తితో కుటుంబం యావత్తు మరణానంతరం దేహదానం చేయడానికి ముందుకొచ్చి పరోపకారార్థం ఇదం శరీరమనే ఆర్యోక్తికి నిలువెత్తు నిదర్శనమయ్యాడు.**

'మానవసేవే మాధవసేవ' అనే ఆశయంతో పని చేస్తున్నాడు కోవూరులోని శాంతినగర్‌కు చెందిన దేవిరెడ్డి సురేష్‌రెడ్డి. పరోపకారార్థం ఇదం శరీరం అన్న ఆర్యోక్తిని ఆచరిస్తున్నాడు ఆయన. చిన్న కూలీగా జీవితాన్ని ప్రారంభించిన సురేష్‌రెడ్డి సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. రక్తదానం, నేత్రదానం ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే ఆయన ఇటీవల మరణానంతరం తన శరీరాన్ని ఓ స్వచ్ఛంద సంస్థకు దానం చేయను ముందుకొచ్చాడు. ఆయనకు తోడు నీడగా నిలబడింది ఆయన కుటుంబం. భార్య విజయలక్ష్మి, కుమారుడు సువర్చన్‌రెడ్డి, కుమార్తె శ్రీతులసిరెడ్డిలు కూడా హైదరాబాద్, చెన్నై నగరాల్లోని మోహన్ ఫౌండేషన్ సంస్థలకు మరణానంతరం తమ శరీరాలను దానం చేస్తామని అగ్రిమెంట్ చేసి తమలోని దానగుణాన్ని చాటుకొన్నారు. దీంతో దేవిరెడ్డి సురేష్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

నెల్లూరు నగరంలోని జూబ్లీ ఆస్పత్రిలో డాక్టర్ నిర్మల స్ఫూర్తితో మొట్ట మొదటిసారి సురేష్‌రెడ్డి రక్తదానం చేశాడు. 32 ఏళ్ల వయసు గల ఆయన ఇప్పటికి 38సార్లు రక్తం దానమిచ్చాడు. సురేష్‌రెడ్డి తండ్రి దేవిరెడ్డి పోలిరెడ్డి చనిపోయిన వెంటనే నెల్లూరులోని మాదరన్ కంటి వైద్యశాలకు కళ్లను దానం చేశాడు. ఒకరికి చెప్పే ముందు తాను ఆచరించి చూపాలన్న సిద్ధాంతంతో అడుగు వేసిన ఆయన కోరిక నెరవేరింది. 30కు పైగా కుటుంబాలను ఇప్పటివరకు అభ్యర్థించి, ఒప్పించి వారి బంధువుల మృతదేహాల నుంచి నేత్రాలను నేత్రనిధికి అందించాడు. పలు సాంఘిక సేవా కార్యక్రమాల్లో పాల్గొం

తొరవ 14వ పేజీలో





ఏ దేశమేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

**పాఠకులకు ప్రత్యేక కానుక**

డెబ్భయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.

1-12-2008 నుండి 31-3-2009 కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

## వలసలకు శ్రీకారం

మొదటి పేజీ కొరవ

తనకు టిక్కెట్ ఇవ్వరన్న అనుమానం ఆయనలో ధృఢంగా ఏర్పడింది. దానితో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరి పోతున్నారు. ఒంగోలు జిల్లా ఎస్సీ ఎమ్మెల్యే దారా సాంబయ్య ఈ కోవలో బయటపడిన రెండవ వ్యక్తి. ముఖ్యమంత్రికి సన్నిహితుడైన బాలినేని వాసుకు, సాంబయ్యకు సరిపడదు. సాంబయ్య నియోజకవర్గపరిధిలో చీమకుర్తి గ్రానైట్ గనులు వుండడం వల్ల, వాటి విషయంలో ఇద్దరి మధ్య పేచీలు తలెత్తాయి. ఆ గొడవ చిలికి చిలికి గాలి వానగా మారి, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ శంకుస్థాపన సభతో బయటపడిపోయింది. ఆ సభను అధ్యక్షించే అవకాశం తనకు ఇవ్వకపోవడంలో బాలినేని వాసు ప్రమేయం వుందన్న అనుమానంతో, కాంగ్రెస్ పార్టీలో దళితులకు విలువ లేదనే విమర్శకు దిగాడు సాంబయ్య. బహుజనసమాజ్ పార్టీలో చేరడానికి ఆయన సన్నాహాలు పూర్తి చేసుకొన్నట్లు వినికిడి.

కడపజిల్లాలో ముఖ్యమంత్రికి పాఠశాల నుంచి స్నేహితుడు, సహచరుడైన మదన్‌మోహన్‌రెడ్డి ప్రజారాజ్యంలో చేరడానికి సిద్ధపడుతున్నట్లు చెప్తున్నారు. తనకు రాజంపేట టిక్కెట్ ఇవ్వడన్న అనుమానంతోనే ఈ వలస ప్రణాళిక అట. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలలో ఈ వలసలు అధికంగా వుండే సూచన కనిపిస్తున్నది. మంత్రి గొల్లపల్లి సూర్యారావు కూడా అదే బాట పడుతున్నట్లు చెప్తున్నారు.

అయితే ముఖ్యమంత్రి మాత్రం వీటిని లెక్క చేయడం లేదు. రేపటి ఎన్నికలలో అభ్యర్థులను చూసి కాక, తనను, తను చేసిన మంచి పనులను చూసి మాత్రమే ప్రజలు ఓటు చేస్తారన్నది ఆయన విశ్వాసం. అందువల్ల ఎంత మంది పార్టీ వదలి వెళ్లినా నష్టం లేదని, తను ఎవరిని అభ్యర్థిగా నిలబెడితే వారు గెలిచి తీరుతారని భావిస్తున్నారు. అందువల్ల వలస వెళ్తున్నారన్న సమాచారం అందినప్పటికీ, బుజ్జగింపుల పర్వం మొదలు పెట్టడానికి ఇష్టపడడం లేదు. అయితే ఏ ఏ పిట్టలు గూడు వదలి ఎగిరి పోవడానికి ప్రయత్నిస్తున్నాయో మాత్రం నిశితంగా గమనిస్తున్నారు. అటువంటి వారి మీద తీవ్ర స్థాయిలో ఇంటిలిజెన్స్ నిఘా పెడుతున్నారు.

## ఢిల్లీలో సిఎం

మొదటి పేజీ కొరవ

తున్నదని ముఖ్యమంత్రి గట్టిగా నమ్ముతున్నాడు. చేయించిన సర్వేలు, కార్యకర్తల అభిప్రాయాలు ఆ వాదనను బలపరుస్తున్నాయి. గెలిచే అవకాశం కళ్ల ముందు కనిపిస్తున్నప్పుడు, టిఆర్ఎస్ వంటి చీకాకు పార్టీని తెచ్చి తలపై పెట్టుకోవడం ఎందుకన్నది వైఎస్ నిశ్చితాభిప్రాయం. తెలంగాణా వేర్పాటు అనలు పెద్ద సమస్యే కాదని, ఆ వూసు ఎత్తకుండానే ప్రజల వద్దకు వెళ్లవచ్చునని గట్టిగా వాదిస్తున్నాడు. ఆరునెలల క్రితం జరిగిన ఉపఎన్నికల ఫలితాలు ఆయన వాదనకు బాగా ఉపకరిస్తున్నాయి. తెలంగాణా ఇస్తామని చెప్పకుండానే, తెలంగాణావాద పార్టీలకంటే అధికశాతం ఓట్లు తెచ్చుకోగలిగామని, రేపటి ఎన్నికలలో ఈ ఓట్ల శాతం ఇంకాంచెం పెరుగుతుందే తప్ప తరగదని చెప్తున్నారాయన.

అధిష్టానం ముఖ్యమంత్రి మాటలు మాత్రమే విశ్వసించడం తెలంగాణా సీనియర్లకు ప్రీంగుడు పడడం లేదు. ఆయన్ను అంత ఏకపక్షంగా కానసాగనిస్తే, టిక్కెట్లు వంపిణీ మొత్తం ఆయన గుప్పెట్లో ఇమిడి పోతుందన్నది వారి భయం. పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌కు నిజామాబాద్ లోకసభ స్థానం నుంచి పోటీ చేయాలని కోరిక. ఎం.సత్యనారాయణరావుకు తన కుమారుడికి టిక్కెట్ ఇప్పించుకోవాలని ఉబలాటం. జి.వెంకటస్వామి కూడా పెద్దపల్లి లోకసభ సీటు తన కుమారుడికి కట్టబెట్టాలని చూస్తున్నాడు. ఈ ప్రయత్నాలకు ముఖ్యమంత్రి అడ్డు పడితే ఏమి చేయాలన్నది వీరి ఆందోళన. పైపెచ్చు గెలుపు పట్ల ముఖ్యమంత్రికి వున్న నమ్మకం వీరిలో లేదు. ఎంత చెప్పినా, తెలంగాణా అంశం రేపటి ఎన్నికలలో కీలకమౌతుందని, టిఆర్ఎస్‌తో పొత్తు వుంటే తప్ప గెలవడం సాధ్యం కాదని వీరి భావన. అందుకు ముఖ్యమంత్రిని ఎట్లా ఒప్పించాలో బోధపడడం లేదు.

ఇదిట్లా వుంటే, ఇందిరాగాంధీ హయాం నుంచి కాంగ్రెస్ అధినేతల ఇంట్లోకి నేరుగా, ముందస్తు అనుమతి లేకుండా వెళ్లగలిగే చొరవ వున్న జి.వెంకటస్వామిని సోనియాగాంధీ పూర్తిగా దూరం పెడుతున్నది. అపాయింట్‌మెంట్ అడిగినా ఇవ్వడం లేదు. ఆయన వస్తే, తెలంగాణా వివాదం లేవనెత్తి చీకాకు పెడుతున్నాడని సోనియా గాంధీ విసుక్కొంటున్నారట. అందువల్లనే అపాయింట్‌మెంట్ కోసం బ్రతిమిలాడినా ఆమె పట్టించుకోవడం లేదు. ఈ వైఖరి సీనియర్లందరినీ కలవరపెడుతున్నది. తమకు చీపురుపుల్ల పాటి విలువ కూడా లేకుండా పోతున్నదని ఆవేదన చెందుతున్నారు.

## పరోపకారులు

13వ పేజీ కొరవ

టున్న సురేష్‌రెడ్డి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షిస్తుంటాడు. యాక్సిడెంట్లలో చనిపోయినవారి కుటుంబాలకు దగ్గరుండి సహకారమందిస్తూ వుండడం ఆయన సేవాగుణానికి నిదర్శనం.

గతంలో పదుగుపాడుకు సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో, టపాతోపు రైలుగేటు వద్ద వాటిల్లిన లారీ యాక్సిడెంట్లలో ఆయన చేసిన సేవ ఆమోఘం. పెన్నానది వరద ప్రవాహంలో చిక్కుకున్న జమ్మిపాళెం గ్రామంలో ఆయన సేవా కార్యక్రమాల్ని నిర్వర్తించాడు. వరద భీభత్సం నుంచి అక్కడి ప్రజల్ని కాపాడాడు.

## సేవచేయడం భాగ్యం

వదిమందికి సేవ చేయడం భాగ్యంగా భావిస్తున్నట్లు సురేష్‌రెడ్డి చెప్తున్నారు. నా దేహాన్ని మరొకరికి సేవ లందించేందుకే ఉపయోగపెట్టాలనుకొన్నాను. ఆపదలో వున్న వారిని ఆదుకొంటాను. చేతనైన సహాయం అందిస్తాను. ప్రమాదాల్లో చిక్కుకొన్న వారిని ఏ సమయంలోనైనా భయపడకుండా ఆదుకొనేందుకు ప్రయత్నిస్తుంటాను. బతికినంత కాలం ఈ శరీరం పది మందికి ఉపయోగపడటమే కాకుండా, మరణానంతరం నా శరీరం ఉపయోగపడాలన్నదే నా ఆశయం. ఆ ఉద్దేశ్యంతో మోహన్ ఫౌండేషన్ సంస్థను సంప్రదించి తగిన విధంగా అగ్రిమెంట్ చేశాను. నాకు అండదండగా మా కుటుంబం నిలచింది. భార్య, ఇద్దరు పిల్లలు తాము మరణానంతరం తమ శరీరాన్ని దానం చేశారు. మేము చనిపోయిన తరువాత మా నలుగురి శరీర అవయవాలు అవసరం వున్నవారికో, పరిశోధనలకో ఉపయోగిస్తే అంతకంటే భాగ్యం ఏముంటుందని అంటున్నారు సురేష్‌రెడ్డి. నిస్వార్థ సేవకు నిలువుటద్దంగా నిలుస్తున్న సురేష్‌రెడ్డి, ఆయనకు తోడుగా నిలచిన ఆయన కుటుంబ సభ్యులు అభినందనీయులు. రేపటి తరానికి ఆదర్శనీయులు.

## టిక్కెట్ల అమ్మకాలు

9వ పేజీ కొరవ

అయినా 13 రూపాయలు. టీ ఐదు రూపాయలు. సినిమా హాళ్లలో వున్న దోపిడీ చాలదన్నట్లు ముఖ్యమంత్రి గారు టిక్కెట్ రేటు ఇంకా పెంచుకోవచ్చన్నారు. ఈ జి.ఓ వచ్చిన వెంటనే థియేటర్ల యాజమాన్యాలు ఎంత రేటు పెంచాలనే దానిపై ఆలోచనలు చేస్తున్నాయి. టిక్కెట్ పెంపకం మూలంగా నెల్లూరు నగరంలోని ఎసి థియేటర్లలో హైక్లాస్ టిక్కెట్ 55 నుంచి 60 రూపాయలయ్యే అవకాశం వుంది. వినోదాన్ని కూడా కుటుంబసమేతంగా పంచుకోలేని రోజులివి.

## మూరపూలు

8వ పేజీ కొరవ

అమ్ముతున్నారు. సంపెంగ, క్రోటన్, తూటాకులతో తయారయ్యే మాలలే వంద రూపాయలంటున్నారు. మహిళల అందాలను రెట్టింపు చేసేవి సిగలో పూలే. నగరంలో పూలరేట్లు పెరిగిన దరిమిలా సిగల్లో పూలు తరిగి పోతున్నాయి. పుష్పవిలాపం వ్రాసిన కరుణశ్రీ మాత్రం రేట్లు పెరిగి పూల వినియోగం తగ్గుతున్నందుకు ఏ లోకంలో వున్నా సంతోషపడొచ్చు. ఇంతలు మాత్రం బాధపడుతున్నారు.

## టోల్ ఫుల్...

8వ పేజీ కొరవ

గిన ప్రమాదాల్లో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. నెల్లూరు - కోవూరు క్రాసింగ్ వద్ద ఇదే పరిస్థితి. ఇక్కడే అల్లూరు ఎమ్మెల్యే ఓసారి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కావలి - ముసునూరు, గూడూరు క్రాస్ రోడ్డు వద్ద కూడా ఇదే పరిస్థితి. వాస్తవానికి ఆర్టీఏ నిబంధనల ప్రకారం ప్రధాన క్రాస్ రోడ్లను తెలిపే సూచికబోర్డు రహదారిపై కిలోమీటర్ ముందుండాలి. అదే విధంగా ఇక్కడ వేగ పరిమితి తెలిపే బోర్డులుంచాలి. కానీ అవి ఎక్కడాలేవు. దీనిమూలంగా లెక్కకు మించి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు పెద్ద సమస్య కాకపోయినా రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. టోల్‌ప్లాజా నిర్వాహకులు జిల్లాస్థాయి అధికారులను అసలు పట్టించుకోవడం లేదు. పై స్థాయి పలుకుబడులతో ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారు.

## యాదవులు

6వ పేజీ కొరవ

రావు, కెడ్డయ్య, జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు. గర్జనలో యాదవులందరూ ఐక్యంగా వుండాలని కోరిన నేతలు సభ అయిన వెంటనే ఇటీవల జరిగిన జిల్లా కమిటీ ఎన్నికలకు సంబంధించి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వారి ఐక్యతను వటాపంచలు చేసింది. వారాయుడు యాదవ్ నాయకత్వంలో జరిగిన ఎన్నికలు చెల్లవని సుబ్రహ్మణ్యం యాదవ్ చెప్పడంతో సభకు విచ్చేసిన యాదవులు అందుకే మనం వెనుకబడి వున్నామని చెపులు కొరుక్కొన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్

7వ పేజీ కొరవ

న్నాడు. మైపాడు, గంగపట్నం, రాముడుపాళెం, కొరుటూరు, నరసాపురం, ముదివర్తిపాళెం తదితర గ్రామాల నుంచి వచ్చే వృద్ధుల నుంచి డబ్బులు దండుకుంటుండడం వైద్య వృత్తికే కళంకం తెస్తున్నది. ఇదేమని ఎవరైనా పింఛనుదారుడు ప్రశ్నిస్తే మీ అవసరం కాబట్టి ఇవ్వాల్సిందేనని అంటుండడంతో వారు ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖాధికారులు విచారణ జరిపినా చర్యలు లేవు.

## వెంకటగిరి చేనేతలు

7వ పేజీ కొరవ

సిద్ధవరం, కొత్తపట్నం, జరుగుమల్లి, కొత్తపాళెం, ఉత్తమనెల్లూరు, కొక్కుపాడు, వంజివాక, అల్లంపాడు తదితర పంచాయితీల్లోని పలుగ్రామాల ప్రజలు విషజ్వరాలతో, అంటువ్యాధులు ప్రబలి రోగాల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

## ఇక్కడ జరిగితే

మొదటి పేజీ కొరవ

హైదరాబాద్ పోలీసులకు సాధారణ శాంతిభద్రతల విధులలో తప్ప, తీవ్రవాద పోరాటానికి శిక్షణ లేదు. అనుభవం లేదు. ఆయుధాలు లేవు. గ్రామీణ ప్రాంతాలలో పని చేసే వారికైనా నక్సలైట్లను ఢీకొన్న అనుభవం వుంటుంది కానీ, సిటీ పోలీసులకు విఐపిలకు సలాం కొట్టడం తప్ప మరేమీ తెలియదు. ఈ బలహీనత కనిపెట్టి తీవ్రవాదులు హైదరాబాద్ మీద దాడి చేస్తే ఏమి చేయాలనే అంశం మీద లోతుగా చర్చ జరిపారు అధికారులు. భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు ఏర్పడితే ఎదుర్కోవడానికి ఒక ప్రత్యేకదళాన్ని తయారు చేసి పెట్టుకోవడం మంచిదనే తీర్మానానికి వచ్చారు.

## మత్స్యకారులు

6వ పేజీ కొరవ

పరిచయాలను కలుపుకొని వారిని ఓడార్చారు. మరోవైపు సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి అధికార యంత్రాంగాన్ని వెంట పెట్టుకొని పట్టవు పాళాలను సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ఈ ముగ్గురూ సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఈ దఫా ఎన్నికలలో వివిధపార్టీల తరువున పోటీ చేయాలని సంసిద్ధమవుతున్న వారి కావడం గమనార్హం. ఆదాల సిట్టింగ్ ఎమ్మెల్యేగాగా, సోమిరెడ్డి, సివిలు గతంలో సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగాగా పని చేసిన విషయం తెలిసిందే.

## దొంగతనాలు

7వ పేజీ కొరవ

ఒకే రోజు ధొంగలు పడి నగదు దోచుకెళ్లారు. చిన్న చిన్న దొంగతనాలైతే లెక్క లేదు. ఇంతగా దొంగలు బరితెగించి దొంగతనాలకు పాల్పడుతున్నా పోలీసులు మాత్రం చేతకాని వారిలా మిన్నకుండడం వారి పనితనాన్ని తెలియజేస్తుంది.

## రెవిన్యూ లీలలు

6వ పేజీ కొరవ

లేదని కార్యాలయం బయట బోర్డు కన్పిస్తుంటుంది. లోపలికి వెళ్ళి పెద్ద మొత్తం ముట్టచెప్పినట్లయితే అప్పటికప్పుడు ఫోటోలు తీస్తారు. అలాగే మండలానికి ఇద్దరు ఆర్ఐలు వుండాల్సి వుండగా, ప్రస్తుతం ఒక్క ఆర్ఐ మాత్రమే వున్నాడు. ఆయన కూడా అందరికీ అందుబాటులో వుండడు. ఆఫీసుకు ఆలస్యంగా వచ్చే మల్లీశ్వరిని ప్రశ్నించే ధైర్యం తహశీల్దార్‌కు లేదు.

## రాజ్యలక్ష్మమ్మ

6వ పేజీ కొరవ

సదుపాయాన్ని, సమీపంలో గల కొనేరును తిలకించారు. అనంతరం మంత్రి వెంకటగిరి మండలంలో 82లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కలపాడు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. సిసి కండ్రిగ నుంచి శివగిరి వెళ్లే మార్గంలో తారురోడ్డు వేసేందుకు 1.10కోట్లతో నాబార్డు నిధులను మంజూరు చేయించారు. ఈ రోడ్డు పనులను ప్రారంభించిన రాజ్యలక్ష్మమ్మ, దక్కిలి మండలం ఆముదూరు నుంచి శివగిరికి పిఎంజిఎస్‌వై నిధులతో నిర్మించనున్న తారురోడ్డుకు శంకుస్థాపన చేశారు.

## పసిప్రాణాలు

9వ పేజీ కొరవ

తీవ్రమైన చిన్నపిల్లలకు చాలడం లేదు. రెండేళ్ల క్రితం ఈ ఆసుపత్రి వైద్యులు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మిని కలసి ఆసుపత్రిలో మెరుగైన చికిత్సల కోసం అదనపు వైద్య పరికరాలను కోరారు. కానీ నేటికి ఒక్క పరికరం కూడా మంజూరు చేయలేదు. పరికరాల కొరత, వైద్యులు, సిబ్బంది ఉదాసీనత, మందుల కొరత వెరసి చిన్నపిల్లల ప్రాణాలు తీస్తున్నాయి. చిన్నపిల్లల ఉసురు ఊరికేపోదు. మన ఘనత వహించిన నాయకులు, అధికారుల్లో ఎవరో ఒకరు కల్పించుకొని రేబాల వారి చిన్నపిల్లల ఆసుపత్రి పూర్వ వైభవానికి కృషి చేయాల్సి వుంది.

## వరిపైరుకు తెగుళ్లు

6వ పేజీ కొరవ


ఏదాది కంటే ఈ సంవత్సరం వరి సాగు చేపట్టిన రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం కలుపుతీతకు కూలీలు దొరక్కపోవడం, పైరుకు తెగుళ్ల సోకడంతో ఏమిచేయాలో తెలియని స్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న నేతలు!

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలను ఆకట్టుకొనేందుకు పలు సంక్షేమ పథకాలపై హామీలు గుప్పిస్తుండగా, మరోవైపు అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపైఒకరు వాగ్బాణాలను సంధించుకొంటున్నారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాసే విధంగా మును పెన్నడూ లేనివిధంగా హద్దుమీరి మల్ల యుద్ధంలో తలపడే వస్తాదుల వలె తొడలు చరిచి, మీసాలు మెలివే యడం, అంత్యప్రాసల కోసం నోటి కొచ్చినట్లు మాట్లాడటం ఇటీవల కాలంలో చోటు చేసుకొంటున్నది. సినీనటుడు చిరంజీవి రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజారాజ్యం పార్టీని స్థాపించి, రాష్ట్రవ్యాప్త పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ కొత్త పార్టీ ఆవిర్భావంతో ఓట్లకోసం, అధికారం కోసం ప్రాకులాడుతూ అన్ని రాజకీయ పక్షాలు ప్రజలను ఆకట్టుకొనేందుకు గారడీ విద్యలు ప్రదర్శిస్తున్నాయి. ఈ పరంపరలో ఇటీవల తెలుగుదేశం పార్టీ నిర్వహించిన యువగర్జన సదస్సులో సినీనటుడు బాలకృష్ణ అభిమానులను, కార్యకర్తలను సంతోషపరిచేందుకు తొడ గొట్టాడు. ప్రజారాజ్యం పార్టీ అధినేత



చిరంజీవి పులివెందులకు వెళ్లిన సందర్భంలో తొడచరిచి, మీసం తిప్పాడు. బాలకృష్ణ తొడగొట్టినందుకు పెద్దగా స్పందించని అధికారపార్టీ, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గానికి వెళ్లి తొడగొట్టి, మీసం తిప్పిన చిరంజీవిపై ముప్పేటదాడి చేస్తున్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, చిరంజీవిపై విరుచుకపడ్డారు. ఆయన చేష్టలు రౌడీలా వున్నాయని అంటూ నాటకీయంగా స్పందించారు.



కుయ్... కుయ్... మంటూ 108 సైరెన్లు కూతపెట్టినట్లు మిమిక్రీ చేయడమేకాక ప్రజలకు ఫ్లైయింగ్ కిస్సులు ఇచ్చాడు. మరోవైపు మంత్రి మారెప్ప తన సహజ శైలిలో బాలకృష్ణపై వ్యంగ్య వ్యాఖ్యానాలు చేశారు. బాలకృష్ణను రక్తకన్నీరు నాటకంలో నాగభూషణంతో పోల్చారు. చిరంజీవి చిలకలూరిపేటకు వెళ్లి చిలకా క్షేమమా... అంటాడని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల విమర్శలకు స్పందించిన చిరంజీవి తొడగొట్టడం,



మీసం తిప్పడం పౌరుషానికి చిహ్నంగా అభివర్ణించారు. వివిధ పార్టీ నేతల విమర్శలు, ప్రతి విమర్శలు, వ్యాఖ్యానాలపై పలువురి ప్రజల అభిప్రాయాలు ఈ విధంగా వున్నాయి.

## ప్రజలు గమనిస్తున్నారు!



ఓట్ల కోసం నేతలు చేసే ఫీట్లు ప్రజలు గమనిస్తూనే వున్నారు. రోడ్ షోలు, సమావేశాలు నిర్వహించుకొనే హక్కు ప్రజాస్వామ్యంలో ఎవరికైనా వుంది. అంతమాత్రాన దిగజారి ఒకరిని మించి మరొకరు తామేమీ తీసిపోము అన్నట్లు ప్రవర్తించడం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. తొడలు చరచడం, మీసాలు తిప్పడం, గాలిలోకి ముద్దులు పెట్టడం, కుయ్ మంటూ రాగాలు తీయడం ఎవరికోసం. ఎవరికి లబ్ది చేకూర్చడం కోసం అనేది నాయకులు ఆలోచించాలి. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు, పథకాలను చేపడితే మంచిది.

హనుమంతరావు, నెల్లూరు.

## ఒరిగేది శూన్యం



ఎన్నికలు దగ్గర పడేటప్పటికి ఎవరికి వారు ప్రజలను ఆకట్టుకొని, ఓట్లను రాబట్టుకొనేందుకు పలురకాల విన్యాసాలు చేస్తున్నారు నేటి పాలకులు, ప్రతిపక్ష పార్టీలు. సినీనటులు రాజకీయాల్లోకి, ఎన్నికల, సభలు, సమావేశాలకు రావడం అభిమానులను ఉత్సాహపరిచేందుకు రకరకాల హావభావాలతో రక్తికట్టిస్తుంటారు. ఈ జాడ్యం ఇప్పుడు నాయకులకు, సినిమాల నుంచి రాజకీయాలలోకి క్రొత్తగా వచ్చిన వారికి సోకింది. తొడగొట్టడం, మీసాలు తిప్పడం, గాలిలోకి ముద్దులు పెట్టడం, మిమిక్రీ చేయడం, ప్రాసల కోసం హద్దుదాటి మాట్లాడడం వంటి వన్నీ కాలక్షేపానికి, కాసింత వినోదాన్ని పంచడానికి బాగుంటాయి తప్పితే ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడవు.

కె.రమణారెడ్డి, నెల్లూరు.

## ఇవేం పనులు!




నాయకుల దిగజారుడుతనానికి, ప్రజలంటే ఏమాత్రం గౌరవాభిమానం లేదనేందుకు ఇటీవల కాలంలో వివిధ పార్టీల నేతలు, మంత్రులు చేస్తున్న విమర్శలు, విన్యాసాలే నిదర్శనం. బాలకృష్ణ యువగర్జనలో తొడకొడితే, చిరంజీవి పులివెందులలో తొడగొట్టి, మీసం తిప్పారు. ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వారికి తానేమీ తీసిపోనంటూ ఫ్లైయింగ్ కిస్సులు, మిమిక్రీ చేయడం ఆయా వ్యక్తుల స్థాయికి తగినవి కావు. హుందాగా వ్యవహరించాల్సిన నేతలు, రేపటి పాలకులు ఇలా దిగజారి ప్రవర్తించడం, నోటి కొచ్చినట్లు మాట్లాడడాన్ని ప్రజలు హర్షించరు. ఇకనైనా అన్ని రాజకీయ పక్షాలు తమ మాటలు, చేష్టల విన్యాసాలను మానాలి.

పి.శివారెడ్డి, నెల్లూరు.


# శ్రద్ధాంజలి

జాతస్య హిధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ
తస్మా దపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి



జననం 03-07-1919

మరణం 18-11-2008

శ్రీ కాకాణి రమణారెడ్డి గారు
బెంగుళూరు


మా అభివృద్ధికి మార్గదర్శి
మానవతా విలువలు కలిగిన మహోన్నత వ్యక్తి
శ్రీ కాకాణి రమణారెడ్డి గారు
తేది 18-11-2008 స్వర్గస్తులైనారు. వారి ఆత్మకు
శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుటుంబ సభ్యులు

# ఉత్తరక్రియలు

నైనం చిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః!
న చైనం క్లేదయన్త్యాపో, న శోషయతి మారుతః!!

(ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు, నీరు తడప లేదు, గాలి ఎండబెట్టనూలేదు.)



## శ్రీమతి యర్రగుంట ఓబులమ్మ

స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.

మరణం :13-11-2008

నిరంతరం శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిల పరుచుకొంటాం.

దివి నుంచి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ....

మీ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుమారుడు - కోడలు : యర్రగుంట వెంకటరమణారెడ్డి - సీతారామమ్మ

మనుమడు - మనుమరాలు : యర్రగుంట సుధాకర్‌రెడ్డి - అనూష

మునిమనుమలు : లోకేష్‌రెడ్డి - ధనేష్‌రెడ్డి

**పెద్దకర్మ :** 03-12-2008 తేది బుధవారం 6/549, సింగరాజువారి వీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరులోని మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.